జమీన్‌రైతు

ESTD. 1939
Regd. No. H. NL. 18
సంపుటం: 59 సంచిక 21
27-5-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

మహానాడులో బూడిదైన ఆంధ్రుల ఆత్మగౌరవం!

ఆంధ్రుల ఆత్మగౌరవం మహానాడులో తగలబడిపోయింది. ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలాతీయించి బూడిద మిగిల్చిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రస్తుత ప్రజల ఆత్మగౌరవాన్నికూడా మంటగల్పి, బూడిదగా మార్చి, వినోదిస్తున్నాడా అనిస్తున్నది.

మహా ఆడంబరంగా, మహా అట్టహాసంగా, మహా మనంగా, మహా దుబారాగా నిర్వహిస్తున్న వివిధవార్ల ఆరవ మహానాడులో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే ఇవి తెలుగువాడిన్నవాడెవరూ రాష్ట్రం పొలిమేరలదాటివెళ్ళి రంపపుత్తి ప్రజలకేదేమోనన్న భయం కల్గుతుంది.

తనకీర్తికాంక్ష, తనఅహంకారత్వం తన హ్యూజల్ సిద్ధాంత ఆధిపత్య, తన పదవీకాంక్ష, తన రక్తబంధుత్వ, తన పాదాలత్వం,తనవినయవిధేయత, తన సినిమా గారడీలు, తన ఓట్ల వగదిపేషాలు, తన తప్పులు కప్పిపెట్టుకోవడాలు,తన తిట్లదీవిత తీర్పుకోవడానికి;తాను చేవున్నవే మరికొం

-కారవ 12వ పేజీలో

మా ప్రత్యేక విలేఖరి

రవ్వం రంపహానాడులో జరుగుతున్న ప్రతివిలిస్తున్నాయి. తనకుతప్పమెదిపిద తలకాయవున్న మరెవ్వరికీ ఆత్మగౌరవం వుండకూడదన్న అహంభావపూరితవైఖరితో ఆయన మహానాడు నిర్వహిస్తున్నారు.

పుట్టి బుద్ధెరిగిన తర్వాత ప్రతి కార్యకర్తయిరూ, అమాటకొస్తే ప్రతి ప్రపంచ పౌరుడూ ఇప్పటికెన్నో రాజకీయ సభలను, రాజకీయ పార్టీల మహాసభలను, నాయకుల సమావేశాలను చూసివుంటాడు గాని, ఇటువంటి మహానాడు ఇప్పటి వరకూ మహోదాహరణ ప్రపంచములోనూ, ప్రజల ఎదుట కుప్పిగంతులు చేయడానికి ఎన్టీఆర్ ఈ మహానాడు తలపెట్టినట్లుంది. ఆయనలోఅణువణువున ఆవరించిన స్వార్థి శయం, నియంతృత్వ పోకడలు, స్వార్థ

-కారవ 12వ పేజీలో

ప్రతిపక్షాలన్నీ కలిసి పాపం రామారావును నవ్వులపాల్జేస్తున్నాయి!

ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని జనతాపార్టీలవారు బహిష్కరించడంతో కోట్లురూపాయల ఖర్చుతో తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన మహానాడు సభలు ఏ పర్యవసానాన్నీ సాధించకుండా తుస్సుమనే ప్రమాదం ఏర్పడింది. ఈ సభల్లో జరగాల్సిన ప్రతిపక్షనాయకుల సమావేశంలాంటి జాతీయస్థాయిలో పోగొట్టుకున్న తన స్థానాన్ని తిరిగి పొందాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కొంతంత ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆ ఆశలను పటాపంచలుచేసి ఆయనను పగులగొట్టినపేరు ముందుగా సి.పి.ఐ., సి.పి.ఎం. తర్వాత తెలుగుదేశం పార్టీతో పాత మిత్రత్వాన్ని తిరిగి పునరుద్ధరించుకోవాలని ఉబలాటపడుతున్న బి. జె. పి. వల్లనే తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ నవ్వులపాలు కానుందని విశేషం.

శ్రీ రామారావును హిట్లర్‌తో పోలుస్తూ మతతత్వపార్టీఅయిన బి.జె.పి. పాల్గొనే సమావేశాల్లో తన పార్టీ పాల్గొనేది లేదని రాష్ట్ర సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ ఎ. గిరి ప్రసాద్ చేసిన ప్రకటనతో తెలుగుదేశం పార్టీకి అత్యంత మిత్రపక్షమైన సి.పి.ఎం. పార్టీ గొంతులో పచ్చివెలక్కాయ పడింది.

హైదరాబాదు లేఖ

జాతీయస్థాయి రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీని ఏకాకిని చేయడంలో సి. పి. ఐ. కేంద్రనాయకత్వం అంతకు ముందు ఎంత విజృంభించినా సమావేశానికి హాజరు కాకూడదనే సి.పి.ఐ. నిర్ణయం తీసుకొంది. ఆహ్వానించిన సమావేశానికి హాజరుకావాలనే రాష్ట్ర సి.పి.ఎం. నాయకులు అనుకున్నారు. కాని సి.పి.ఐ. తీసుకున్న వైఖరితో ఆ పార్టీ

-కారవ 12వ పేజీలో

'ఉదయం దాసరి'గా కాక 'దాసరి ఉదయం'గా గణుతికెక్కిన

దాసరి నారాయణరావు

జమీన్‌రైతు జనకుడు స్వర్గీయ వెల్లూరు వెంకట్రామానాయుడు స్మృత్యర్థంగా ఇస్తున్న రామానాయుడు అవార్డును ఈ ఏడాది ఉదయం దినపత్రిక ప్రధాన సంపాదకుడు డాక్టర్ దాసరి నారాయణరావు గారికి ప్రదానం చేస్తున్నాము. 1974 నుండి ఆనవాయితీ తప్పకుండా జరుగుతున్న జమీన్‌రైతురామానాయుడుసన్మాన పరంపరలో ఇది 14 వది!

తెలుగు పత్రికా రంగంలోకి ప్రళయ ప్రభంజనంవలె 'ఉదయం' దిన పత్రికను ప్రవేశపెట్టి, తెలుగు పాఠకుడ్ని కట్టిపడేసిన ప్రతిభావంతుడు దాసరి నారాయణరావు. సమకాలీన పత్రికా రంగంలో ఒక దిన పత్రిక స్థాపకుడు ఒకడుంటా ఒక ప్రత్యేకరకమ సంపాదించడం; సంపాదకుడుగా రాణించడంటా ఒక రాజకీయ సంచలనం సృష్టించిన దాసరికి జమీన్‌రైతు రామానాయుడు అవార్డు ప్రదానం ఏ రకంగా చూసినా సమంజసమే!



తెలుగు పత్రికా రంగంలో, సినిమా రంగంలో రాణించి ఎన్నో ఉన్నత శిఖరాంధిరోహించిన దాసరి నారాయణరావు జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొ

-కారవ 7వ పేజీలో

తెలుగు పత్రికా రంగంలో ఇంతటి ఉన్నత స్థానాన్ని అధిరోహించిన దాసరి నారాయణరావు ఒకప్పుడు ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఆయన ఎదుగుదలలో ఆయన సతీమణి శ్రీమతి పద్మ దాసరి పాత్ర కూడా ఎంతో వుంది. ఆమె ఆయనకు అన్ని విధాలా అండదండలు అందించారు. ఆయన ఎదుగుదలకు ఆమె ఎంతో తోడ్పడ్డారు. ఆమె ఆయనకు ఎంతో ధైర్యం చెప్పారు. ఆయన ఎదుగుదలలో ఆమె పాత్ర ఎంతో వుంది

మినీ యూనివర్సిటీగా జవహర్ భారతి కాలేజి

విశ్వ సంస్థ స్థాపన మహోన్నత మహిమా లేక సంస్థాపకుల సంకల్పబలమో తెలియదుగాని, కొన్ని విద్యా కాలేజీలు బాగా విస్తరించి పోతాయి. పత్రికలకెక్కే ప్రగతిని సాధిస్తాయి. పురోగమన దిశలో దానికి అడ్డాలు, ఆటంకాలు ఎదురైనా విస్తరణ దశలో హద్దులు, ఎల్లలువుండవు.

స్థాపకుల దీక్షాదక్షతల్ని మించి, అందరి ఊహలను తలక్రిందులు చేసి ఎదిగిన, ఎదుగుతున్న సంస్థలలో మన జిల్లా వరకు కావలి కాలేజి ప్రథమస్థానమలంకరిస్తుంది. పుట్టిన పాతికేళ్ళలో జవహర్ భారతి ఎంత ఎత్తుకు ఎదిగింది! ఎన్ని ప్రత్యేకతలను సమకూర్చుకున్నది! ఎంత ఖ్యాతి సముపార్జించింది! తనతోటి ప్రారంభమైన కాలేజీలు ఎదుగూబొదుగూ లేక గిటకబారిపోతున్నాయి. తనకంటే ఎన్నేళ్ల ముందో పుట్టిన నెల్లూరు వి ఆర్ కాలేజి వయస్సుడిగిన ముసిల్దానివలె లేవలేక మూలపడి మూల్గుతూంది. జవహర్ భారతి మాత్రం ఇంకా, పటుదింతైనట్లు ఉన్నత శిఖరాలధిరోహిస్తూంది.

ఇప్పటివరకు జవహర్ భారతి సంతరించుకున్న ప్రత్యేకతలొక ఎత్తు; ఇప్పుడు సాధించిన 'స్వయం ప్రతిపత్తి' ఒక్కటే ఒక ఎత్తు. కళాశాలల నిర్వహణలో యు జి సి అంటపెట్టిన విప్లవాత్మక

> స్వయం ప్రతిపత్తితో
> సర్వతోముఖ
> వికాసానికి ఆస్కారం

ప్రయోగం స్వయంప్రతిపత్తి కళాశాలలు. విశ్వవిద్యాలయాల పరిధి పెరిగి, అనుబంధ కళాశాలల సంఖ్య ఇబ్బడిముబ్బడికావడంతో యూనివర్సిటీలు మినీ గవర్నమెంట్లుగా



డి. ఆర్. కం ఫలించింది!

తయారై అధికార వ్యవస్థలకు సహజసిద్ధమైన రోగాలనన్నింటినీ సంక్రమించుకోవడంతో విద్యాప్రమాణాలస్థాయి, విద్యారంగంలో ఆధునికీకరణ అసాధ్యంగా పరిణమిస్తున్నాయన్న అసంతృప్తి విద్యావేత్తలలో చాలాకాలం నుంచి వుంది.

అందుకు పరిష్కారంగా యు. జి. సి. అన్వేషించిన మార్గమే స్వయం ప్రతిపత్తి కళాశాలలు. దేశవ్యాప్తంగా ఏడవ ప్రణాళికా కాలంలో 500 కాలేజీలకు అటానమస్ స్థాయి నివ్వాలని సంకల్పించి, ప్రయోగాత్మకంగా మొదట వంద కళాశాలలను ఇందుకై ఎంపికచేశారు. అందులో ఒకటైన ఘనత మన కావలి జవహర్ భారతికి లభించింది.

ఈ విధానంలో, 9 మంది సభ్యులతో కూడిన కాలేజి యాజమాన్య కమిటీ ఏర్పడుతుంది. కాలేజి దాతలు ఇద్దరు, వారు ఎంపికచేసే విద్యావంతులు ఇద్దరు, యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వం, యుజిసిల తరఫున ఒక్కొక్కరు, ఇద్దరు సీనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపల్ సభ్యులుగా వుంటారు. కాలేజి నిర్వహణ వీరి చేతుల మీదుగా జరుగుతుంది.

విద్యావిషయాలను నిర్ణయించడానికి ఒక ఎకడమిక్ కౌన్సిల్ వుంటుంది. దీనికి ప్రిన్సిపల్ అధ్యక్షుడు. డిపార్టుమెంట్ హెడ్‌లు, బయటిప విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు సభ్యులుగావుంటారు.

యాజమాన్య కమిటీ, ఎకడమిక్

-కొరవ 8వ పేజీలో

పినాకిని తీరం

నా ఓటుకు

'పీటో' పవర్ వుందేః

19 తేది రాత్రి పది గంటలప్పుడు అకస్మాత్తుగా మా ఇంటికి కరెంటు పోయింది. చుట్టూవుంది - మా వీధికి మాత్రం ఆ రాత్రి జాగారపు శిక్షణిక్ష!

కరెంటు పోవడం ఆశ్చర్యం లేదు: అన్నగారు ఆరుకోట్ల ఆంధ్రులకు ప్రసాదించిన దివ్యవరం అది; అందువల్ల అబ్బురం అనిపించదు. కాని చుట్టూవుండి మాకు మాత్రం పోయేసరికి ఆవేదన ఏమి చెప్పమంటారు! ప్రక్కనున్న పోల్‌లో మంటలు రేగి తీగలు కాలిపోయాయి; దానిఫలితం మాకు మాత్రం పోక! పదిమందితో చావు పెళ్ళితోసమానమంటారు, అందరికీ పోయి వుంటే ఒకే చింత; మాకు మాత్రం పోయేసరికి అకారాధరెట్టింపైందా అనిపించింది. రాత్రి షుమారు పది. ఆతేటప్పుడు ఎవరికి ఫిర్యాదు చెయ్యగలం? సబ్‌స్టేషన్‌కు చెప్పవచ్చు; కాని అప్పుడు లైన్‌మీద పోయే సిబ్బందివుంటుందా? వున్నా నిద్ర కళ్ళు, పైగా రాత్రిపూట స్తంభం ఎక్కడమంటే ఏమి ప్రమాదమో? విద్యుచ్ఛక్తి క్రింది సిబ్బంది యువకులుగా వుంటారు; విలువైన ప్రాణాలను 'రిస్కు' చేయించడం మనస్కరించదు. ఎ. ఇ. లకు, ఎ. డి. ఇ. లకు మొరపెట్టు కుందామంటే; పాపం పగలంతా తిరిగి తిరిగి పని చేసిచేసి అలసి సొలసి ఇంటికివచ్చి అట్లా మంచంమీద వాలి వుంటారు; ఫోన్ చేసినా వుపయోగముండదు; వారు సమయానికి ఫోన్‌వద్ద వుండి ఎత్తుకుంటేసరేవుండిగాని,లేకుంటేవారి శ్రీమతులుకూడాపిలువరు;పిలువకూడదనికాదు. పాపం పగలంతా కష్టపడి ఇంటికి వచ్చిన వారిని పిలవడం ఎట్లాఅనే సానుభూతితోనే! అందువల్ల వారికి ఫోన్ చెయ్యడానికి బుద్ధి పుట్టదు. మిగిలింది ఆ రాత్రి గాలిగిలి లేకుండా సెగలు పొగలలో వుడకక తప్పని శిక్ష!

శివరాత్రి, వైకుంఠ ఏకాదశి, లేక రంగడి గరుడ సేవవంటి పర్వదినసందర్భాలలో ఏనాడూ జాగారం చేసినవాణ్ణి కాదు. పెళ్ళవారలు రాత్రంటిలేక నిలువున మూర్ఛపోవడం ఎరిగినవాణ్ణికాదు. శరీరం నుండి బుగబుగ సెగలు బక్కుతున్నాయి; చెమట వూటగా దానంతటదికారిపోతున్నది; క్వెచోపేకంలో జలకాలాడుతూ, కునుకుతూ ముడివడుతూ వన్ను నేను తిట్టుకుంటూ ఆ రాత్రి గడిపేటప్పటికి బ్రహ్మప్రళయమైంది. దీనమ్మకడుపుకాల ఈ కరెంటుకు నిప్పులుచెరిగే ఎండల్లోని రోగంరావాల్నా, ఆ కాళరాత్రిని తలచుకుంటే ఈక్షణంలో కూడా నాడులు కంపనం ఎత్తుతుంది-అతిశయోక్తి కాదు!

టి. వి. లో అప్పుడే ఇంగ్లీషున్యూస్ పూర్తిఅవుతున్నది. అమృతసర్‌లోని స్వర్ణదేవాలయం ఉగ్రవాదుల దురాక్రమణనుండి పూర్తిగా విముక్తమైంది ఆరోజు సాయంకాలమే; మిగిలివుండిన 46 మంది నరరూపరాక్షసులైన వుగ్రవాదులు లొంగుబాటుకు గుర్తుగా రెండుచేతులు పైకెత్తి, అధికారులు బయటకు రమ్మన్న మార్గంలో వరుసగా వచ్చి లొంగిపోయిన దినం అది. "ఆపరేషన్ బ్లాక్ థండర్" పేరుతో పదిరోజులపాటు అత్యంత మెళుకువగా, నైపుణ్యంగా, బెట్టుగా ఉగ్రవాదులను బయటకు రప్పించగలిగిన విజయోత్సవ దినం అది. ఆద్యంతాలన్నీ అన్యూస్ బులిటెన్‌లోవచ్చాయి; నిశ్శబ్దంగా, గర్వించదగినట్లుగా మన భద్రతాదళాలు సాధించిన విజయానికి హృదయం వుప్పొంగిపోయింది. ఆ ఆనందం మనసులో అట్లానేవుంది; వార్తా ప్రసారమూ పూర్తికాలేదు; ఇంతలోనే లైట్లుపోయి చిమ్మచీకటి, నరకప్రాయమైన సెగ, వుక్క, చెమట!

ఆ చీకట్లో నా మనసు అనేక సమస్యల మీదకు ఆర్టీ పరుగుతీసింది; ఒక గంట రెండు గంటల జాగారంకాదు; అందువల్ల

-కొరవ 8వ పేజీలో

• ఉత్తరక్రియలు •

జననం :
22-11-39



మరణం :
16-5-88

మా కుమారుడు

ఓడూరు మురారిరెడ్డి

(International Printers Ltd , Hyderabad)

16-5-88 తేది స్వర్గస్తుడైనాడు

వారి కర్మక్రతువులు

5-6-88 తేది ఆదివారం శిలాప్రతిష్ఠ

6-6-88 తేది సోమవారం శిలోద్వాసన

చేనిగుంట గ్రామంలో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఓడూరు చెంగారెడ్డి

జనవాళ చంద్రశేఖరరెడ్డి-మేనమామ, ఇతర కుటుంబసభ్యులు

కోట డిస్ట్రిక్టు మున్సిఫ్ వారి కోర్టులో

E P No 41 of 1986 in N.O.S. No. 612 of 1972

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజరు, నెల్లూరు -వాది

ఈదుర్గుంటి కుటుంబరావు వగయిరాలు - ప్రతివాదులు

— వేలం ప్రకటన —

పై నంబరు దావాలో ప్రతివాది డిక్రీ బాకీ చెల్లించనందువలన సదరు షెడ్యూలులో కనపరచిన ప్రతివాది యొక్క ఆస్తిని పై కోర్టు వారి ఎదుట 6-6-88 తేదిన పగలు 10.30 గంటలనుండి బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు ఎవరయినను కోర్టుకు హాజరయి పాటలలో పాల్గొని పాడుకొనవచ్చును.

—షెడ్యూలు—

నెల్లూరు రిజిష్ట్రేషన్ నాయుడుపేట సబ్ రిజిష్ట్రేషనులో చేరిన నాయుడుపేట తాలూకా, ఓజిలి గ్రామంలో 1వ JDRకు హక్కు అనుభవముగలఆస్తి వివరం

వ. నెం.	స. నెం.	ప.నెం	పూర్తి విస్తీర్ణం ఎ. ట్లు	అనుభవం ఎ. ట్లు హెక్టార్లు	వాది విలువ రు. లు.
1)	109	271/2	0.75	0.75 (0.300) మెట్ట	1800 00
2)	245	10/5	0.85	0.85 (0.340) మెట్ట	1800.00
3)	260	10/4	0.85	0.85 (0.340) మెట్ట	1700.00

Total ఎ 2.45 టు 2.45 0.980 Hectors

అమీనా విలువ రు. 14,700.00

పై ఆస్తిపై ఎలాంటి పరాధీనములు లేవు. వేలం వాయిదా తే 6-6-88 ది.

పెళ్లేటి గోపాల్ రెడ్డి
DHR అడ్వొకేటు—కోట

Sale Date 6-6-88

జమీన్‌రైతు

ప్రమాదకర ధోరణి

స్వర్ణదేవాలయాన్ని ఖలిస్తాన్ ఉగ్రవాదులనుండి ఖాళీ చేసినందుకు భారత ప్రభుత్వాన్ని అభినందించనివారులేరు: హర్షించనివారు లేరు: అన్ని ప్రతిపక్షాలు ఆ చర్యను సమర్థించాయి. పంజాబు సమస్యా పరిష్కారంలో, ఉగ్రవాదులను అదుపులో పెట్టడంలో భారతప్రభుత్వం సరిగా వ్యవహరించలేక పోతున్నదని, విఫలమవుతున్నదనే విమర్శలు తప్ప, అల్పసంఖ్యాకులైన తీవ్రవాదులు, వారి సొంత భూతి పదవులకోసం పంజాబును ఖలిస్తాన్‌దేశీ దణ్ణం పెట్టమని, దేశ సమగ్రతను భంగపరచమని ఏ మూర్ఖ రాజకీయవాదీ చెప్పడంలేదు. అరకొర్లు ఆంధ్రులు చేసుకున్న పాపమో ఏమో, ఈ విషయంలో తెలుగుదేశం ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారి వైఖరిమాత్రం మొదటినుండి భిన్నంగానూ, దురదృష్టకరంగానూ వుంటున్నది.

నాలుగేళ్ళక్రితం ఇందిరాగాంధీ ప్రధానిగా వుండగా భింద్రన్‌వాలా స్వర్ణ దేవాలయాన్ని ఖలిస్థాన్ సైనిక కేంద్రంగా, ఆయుధాగారంగామార్చి, మత సామరస్యతకు, దేశ సమగ్రతకు ముప్పుగా పరిణమించినపుడు సైనికచర్యద్వారా విముక్తి కల్గించి దాని పవిత్రత కాపాడితే, భారత ప్రభుత్వ ఆ చర్యను రామారావు నీతంగా విమర్శించాడు. కాషాయాంబరాలతో తాను నేరుగా పంజాబు ప్రజల మధ్యకు దూరి ప్రబోధంద్వారా శిక్కులను మార్చిపారివేయగలనని ప్రకటించాడుగాని, తొందరపడి అక్కడకుపోతే తన ప్రాణానికి ముప్పు అనుకున్నాడో ఏమో తర్వాత ఆ వూసేలేదు! దేశద్రోహులనుండి అప్పుడు స్వర్ణదేవాలయ పవిత్రతను కాపాడినందుకు ప్రధాని ఇందిరాగాంధీ తన ప్రాణాలనే అర్పించుకోవలసి వచ్చింది.

మొన్న పదిరోజుల ప్రయత్నంతో నయభయ మార్గాలవలంబించి స్వర్ణదేవాలయంలోని గర్భగుడి హరమందిర్‌నుకూడా మలినం చేసి దేవుడికి మతానికి తీరని అపచారం గావించిన వుగ్రవాదులను బయటకు రప్పించి, శిక్కులకు దేశానికి ప్రధాని రాజీవ్‌గాంధీ మహోపకారం చేస్తే, భారత ప్రభుత్వం తొందరపడిందని వ్యాఖ్యానించాడు రామారావు. అంతేకాదు-ఈ చర్య శిక్కుల మనోభావాలను దెబ్బతీసేదిగా వుందని విమర్శించాడు. తన ఈ పలుకులు పార్టీ ప్రతిష్ఠకు ప్రతీఘాతమని ఉపేంద్ర వంటివారెవరైనా హెచ్చరించారో ఏమో, పదిహేను నిమిషాలు కాకముందే మళ్ళీ పత్రికలవారిని పిలిచి తన వ్యాఖ్యలు రాజీవ్‌గాంధీ చర్యలకు సంబంధించినవికాదని, నాలుగేళ్ళనాటి 'బ్లూ స్టార్'కు వర్తిస్తాయని సమర్థించుకోడానికి ప్రయత్నించాడు. క్షణంలో మాటమార్చి తాను తెలివితక్కువవాడుగా ప్రజలముందు చిన్నబోవడం తప్ప, ఆయన సమర్థనకు పొరపాటుపడే తెలివితక్కువవాడెవడుంటాడు?

రామారావుగారి మనోగత భావాలకు, వైఖరికి దర్పణం ఆయన మొదటి వ్యాఖ్య; నాలుగేళ్ళనాటికి నేటికి ఆయన ఆలోచనలలో, విధానాలలో కించిత్‌కూడా మార్పులేదు. దేశ విచ్ఛిన్నమే ఆయన వైఖరి; విధ్వంసకర శక్తులను కేంద్రీకరించడం, బలపరచడం, కాంగ్రెస్‌ను గద్దెదింపి సందుజూచుకొని ప్రధాని కావడానికి ప్రయత్నించడం... ఇదీ ఆయన జీవిత ధ్యేయం. తనకు ప్రధానిత్వంమీద ఆశ లేదంటూనే, తానైతే పంజాబుసమస్యను తృటిలో పరిష్కరిస్తాననిప్రగల్భాలు పల్కడంలోనే దాగివుంది ఆయనఆశ! విజయవాడమహానాడుకు ప్రతిపక్ష నాయకులందరిని పిలవడం తన ఆధిక్యతను నిల్పుకోడానికే; దేశంలో రెండేరెండు పార్టీలుండాలనడం, కాంగ్రెసు - దానికి ప్రతిగా తనపార్టీ వుండాలనేది ఆయన అభిమతం. రామారావు రాజకీయ వేషగాడని, అపాత్రభూతని ప్రతిపక్షనాయకులకు తెలుసు; అందుకల్లనే మొహం తప్పిస్తున్నారు, రామారావును పరాభవిస్తున్నారు.

రామారావు కేంద్రాన్నే గుర్తించడంలేదు; రాష్ట్రపతి, గవర్నరు,న్యాయస్థానాలు,అటార్నీజనరల్...అందరినీఅవమానిస్తున్నాడు. ప్రత్యేక వ్యవస్థనే స్వార్థ పరుస్తున్నాడు ప్రతి రాష్ట్రము ఒక స్వతంత్ర రాజ్యంగా విలసిల్లాలనేది అతని ఆకాంక్ష. తనకు మించిన అతివాదిలేడని ప్రజలను మోసగించి హిట్లరువలె నియంతగా వ్యవహరించాలనేది ఆయన కోర్కె. దేశసమైక్యతకు, దేశ భద్రతకు, దేశ స్వాతంత్ర్యానికి రామారావు వంటి వ్యక్తులు తీవ్రమైన ప్రమాదకారులు. ఈ ప్రమాదాన్ని సామాన్య ప్రజలకు నచ్చచెప్పగలగాలి. ఇటువంటి విధ్వంసకర, ప్రమాదకరశక్తులనుండి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోగలగాలి!

జమీన్ రైతు

27-5-1938

రాయలసీమ రైతు మహాసభ

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మించినచో రాయలసీమ వారికి కడుపునిండా అన్నము దొరకును

24 తేది పుంగనూరు గ్రామమున రాజగోపాలన్‌గారి మామిడి తోపునందు బ్రహ్మాండమైన రైతు మహాసభ జరుపబడెను. శ్రీయుత ఆచార్య రంగా గారధ్యక్షత వహించిరి. ''జమీన్ రైతు'' పత్రిక సంపాదకులగు శ్రీ యస్. వెంకట్రామానాయుడు గారు ప్రారంభోపన్యాసమును గావించిరి శ్రీమతి భారతీ రంగా గారు పతాకోత్సవము గావించిరి.

రంగా గారు అధ్యక్షోపన్యాసము చేయుచు దుర్భర క్షామముచే పీడింపబడుచున్న రాయలసీమ వాసుల కష్టములు గట్టెక్కించి తినుటకు కడుపునిండా అన్నమును కలుగజేయదలచినచో తుంగభద్ర ప్రాజెక్టు ఒక్కటియే చాలును. ఈ తుంగభద్ర ప్రాజెక్టును కల పెట్టి 85 సంవత్సరములైనవి. అంతలోపుగ తొమ్మిది మారులు క్షామదేవతరాయలసీమయందు తాండవమాడినది. ఇను లు అన్నమో రామచంద్రా అని అల్లాడినవి. ప్రభుత్వమేలేక చర్చించియు మన మంత్రులకు జ్ఞాపకమున్న దనుకొన్నాము. కాబట్టి ఈ విషయమై మంత్రులు తగు శ్రద్ధ గైకొని ప్రయత్నించవలెనని యేనా కోరిక అనిరి.

నెల్లూరు దక్షిణబోర్డు బైఎలెక్షనులు

గూడూరుసర్కిల్ జిల్లాబోర్డు సీటు పెళ్లేటి వెంకట సుబ్బా రెడ్డి గారి మరణం వలన ఏర్పడ్డ సీటుకు నామినేషనులు 6 తేది, ఎన్నిక 25 తేది.

సిద్ధాగుంట సర్కిలు నామినేషనులు జూన్ 18 తేది, ఎలక్షను జూలై 30 తేది.

50 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు ముచ్చట్లు

(విమర్శకుడు)

ఖద్దరు చూస్తే బెదురా ?

19-5-38న తూమాటి వెంకటప్ప నాయుడుగారు ఒక ఆబార్కారీ కేసులో కావలిగిరి తహశీలువారి కోర్టులో ప్రాసిక్యూషన్ తరఫున సాక్షిగా ఖద్దరు దుస్తులతో హాజరు కాగా, కలగు ర్థ లేదను నెపమున కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టు నేరము క్రింద అప్పుడే దుగలు జరిమానా కాని, జరిమానా చెల్లించని పక్షమున 7 రోజులు వర్ణిత్రైదుగాని విధించినారట.

మల్లప్ప బావా!

ఎండాకాలంలో యీ కాలువ రోడ్డు లకు పెద్ద దిబ్బాయలై పోయింది. వారానికి ఒకసారైనా చెదపు సిద్ధవదిల్తే కొంతకు కొంతైన దోమల బాధ తగ్గగలదు. మలేరియా నివారణ కొరకై ఎంతో డబ్బు తగలేస్తుండే ప్రభుత్వంవారు ఈ చిన్న కార్యానికి పూనుకుంటే తాను కు ఎంతో మేలు చేసిన వారౌతారు. ఈ జనీయడువారు ఇందుకు ఏలాటి అడ్డువుల్లలేయకూడదు. కమీషనరుగారు ఈ విషయంలో తగు శ్రద్ధ వహించాలి.

భూలోకంలో ప్రళయం! దేవలోకంలో కలకలం! నారద రాయబారం!

భూలోకంలో మానవులంతా ప్రాణాలు అరచేత పట్టుకొని బ్రతుకాశ వదులుకున్నారు. భస్మాసురుని ఘోరాలకి హద్దూ పద్దూ లేకుండావుంది ....దీనికి గత్యంతరమేమిటి? ఇలా మానవలోకమంతా భస్మాసురుడికి బలి కావలసిందే? ......ముందుగా ఈ ముప్పు తప్పే ఉపాయమాలోచించాలి...,తలపు తలంచినంతలోనే కనిపించాడు____

[ఆంధ్రాటాకీస్‌వారి మోహినీ భస్మాసుర లోని విశేషాలు] -ఒక విలేఖరి

తమరు తిక్కశంకరయ్య కూడా!

తానురాజకీయవేత్తనుకానని, సినిమాల్లో నటించినట్లే ప్రభుత్వంలోకూడా నటిస్తున్నానని, తాను సినిమాలలో రాముడు, కృష్ణుడు పాత్రలు ధరించడంవల్ల ఆయా పాత్రల గుణగణాలు ఎంతోకొంత తనలో జీర్ణించుకున్నాయని విజయవాడలో ముఖ్యమంత్రిఎన్టీఆర్ చెప్పడంవిడ్డూరంగావుంది. అయ్యా ఎన్టీఆర్‌గారూ! తమరు రాముడు, కృష్ణుడి పాత్రలేకాదు, గజదొంగ, తిక్కశంకరయ్య పాత్రలుకూడా ధరించినాడు కదా! ఎక్కడికిపోలే అక్కడ వెండి చెంబులు, బంగారు పళ్ళాలు దొంగిలించుకుని పోయే గజదొంగ, ఏవేవో నోరు తిరగని రకరకాల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టి, వాటిని మరుసటిరోజే మరచిపోయే తిక్కశంకరయ్య లక్షణాలుకూడా మీలో వున్నాయి. రామారావుగారింకా దొంగగా, రౌడీగా, ఖూనీకోరుగా కూడా సినిమాల్లో నటించాడు. ఆ లక్షణాలుకూడా ఆయనలో జీర్ణించుకునివుంటే ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలకుకూడా చాలా ప్రమాదకరం.

నెల్లూరు — బి. రాధయ్య, జాయింట్ సెక్రటరీ, రాష్ట్ర ఐ.ఎ.టి.యు.సి.

రమేష్‌రెడ్డిగారూ! ఇదిగో అవినీతి

మన మున్సిపల్ ఛైర్మన్ ఆక్కపాక రమేష్‌రెడ్డిగారు తాను అవినీతిని అంతం చేస్తానని, అయితే అవినీతి ఎక్కడవుందో చూపించమని అడుగుతుంటారు. అయ్యా మన టౌనులో అవినీతి లేనిదెక్కడో చెప్పండి? ఎద్దులరేవు సంఘం బ్రిడ్జి మీద దివమ్మూ తెల్లారిలేస్తే చేపల వ్యాపారం, దారి అంతా ఒక చేపలమార్కెట్, గబ్బు గబ్బు అయిపోయిందే__రహదారిని చేపల బజారు చెయ్యడం అవినీతి కాదంటారా ఏంటి? టి.వి.ఎస్. కళ్యాణ సదన్ దగ్గిర వెలసిన, వెలుస్తున్న బంకుల మాటేంటి?

జనవాణి

టవునులో ఎక్కడబడితే అక్కడ అక్రమంగా వెలుస్తున్న మాంసం అంగళ్ళు మీకు కనబడలేదా? వీటిని నిర్మూలించరేం?

నెల్లూరు — ఒకపౌరుడు.

కుస్తీ పోటీలు మంత్రులకైతే...

మహానాడులో నిర్వహించే కుస్తీపోటీలు మంత్రుల మధ్య వుంటే మరింత రంజుగా, పసందుగా వుంటుంది. మంత్రుల బలాబలాలు తేలిపోతాయి. తేరా దూ ద ల

—తరువాత 10 వ పేజీలో

పరమగురువు సాధూరాంజీ దివ్యాశీస్సులతోటి

మీ శాస్త్రము గొప్పది, మీ "హస్తవాచి" గొప్పదని నిర్మాణములు చేయించుకొనిన వేలాది వాస్తు శాస్త్రాభిమానుల కోరిక మేరకు

"రామ్‌జీ వాస్తు సంజీవిని"

అను అనుభవ ఆచరణ వాస్తుశాస్త్ర గ్రంథరచన జరుగుచున్నది

తమ ఆశీస్సులు కోరుతూ, వాస్తు రామచంద్ర

సాధూరాంజీ గృహమ్, రామలింగాపురం, నెల్లూరు-8 (ఏ.పి.)

MODERN SCHOOL

SRINIVASA AGRAHARAM NELLORE. Phone : 7788

I. C. S. E. SYLLABUS

Admissions for play class to VII std. started

High standard of education is assured.

Van facility is available. Seats are limited

Our future plans :

Affiliation to council for the Indian school certificate examinations, New Delhi. (under process) Planning to construct our school building in 1989-'90 with all facilities like play ground, garden, laboratory, library, video and audio equipments, computer systems for all classes and other activities.

Planning to extend the classes up to X std.

CORRESPONDENT

Office working hours : 9 A M - 11 A M on all days except Saturdays and Sundays.



మూలాపేట వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఇటీవల జరిగిన కవి సమ్మేళనంలో కళా ప్రపూర్ణ మదుపూరు కోదండరామిరెడ్డిని సన్మానిస్తున్న దేవాదాయ కమీషనర్ బి. బాపురెడ్డి. ప్రక్కన కన్వీనర్‌గా వ్యవహరించినవారు అనం వివేకానందరెడ్డి, దేవస్థానం ఛైర్మన్ తుమ్మల సుబ్బారెడ్డి కూడా వున్నారు.

★ ★ కవితలు ★ ★

లేఖల రేఖలు

సురభి నరసింహం

ఎన్ని లేఖలు ఎన్ని రేఖలు
ఎన్ని కర్మంకాని గాలలు
ఎట్టి వ్రాతలు, ఎట్టి సేతలు
ఎదురుపడరెడి భావగీతలు॥

ఎన్నో లేఖల వ్రాయుచుందుము
ఎంతో వేదన నొందుచుందుము
వ్యక్తి వ్యాధయము పట్టియిచ్చెడి
శక్తిగలిగిన వెన్ని లేఖలు॥

ఒకరి భావము లొకరు తెలియగ,
ఒకరి బాధల నొకరు ఎరుగగ
సహకరించెడి ఉపరుకొమ్మలు
సఖ్యమును వెలయించు రెమ్మలు॥

ఎదుటివారల తృప్తిపరచును
ఎదను మెరిగెడి మిత్రలేఖలు,
ఎదురుమనసుల కాంతినిలుపును
భేదమెరుగని బంధులేఖలు॥

అభినందన లేఖలందు
ఆనందము వెల్లివిరియు,
అవసరాల వ్రాతలందు
అర్థమొకటె వరుసగుతియు॥

స్నేహలేఖలు బంధులేఖలు,
క్షేమలేఖలు వామలేఖలు
తీరుపేరుల లేనిలేఖలు
మారుపేరుల గగనలేఖలు॥

కొన్ని లేఖలు చదులుకోరును
కొన్ని లేఖలు దిగులురేపును
అన్ని లేఖల వల్లతేలను
ఆత్మీయత కున్న విలువలు॥

దూరభారము తెంచనట్టివి
దోహదము కలిగించునట్టివి
ఎన్ని మారులు చదువుకొన్నను
కొన్ని లేఖలు వెలుగురేఖలు॥

న్యూస్ పొయిట్రీ

వేవకొమ్ము గోపాలరావు

పనిచేయని సిగ్నల్స్

ట్రంకురోడ్డు
గాంధీబొమ్మ సెంటర్లో
పనిచేయని ట్రాఫిక్ సంకేతాలు
వెలగని దీపాల్తో

—కారవ 11 వ పేజీలో

డా॥ ద్విభాష్యం కాశీవిశ్వేనాథం & సన్సువారి
చింతలూరుఆయుర్వేదఫార్మశీ.
H.O: చింతలూరు, బ్రాంచి :- జై ఆంధ్రా మెడికల్ షాపు ఎదురుగా మిద్దెపై, చిన్నబజారు, నెల్లూరు.
శాస్త్రీయమైన ఔషధములు వైద్య సలహాతో లభించును.
బ్రాంచీలు : డ్రోణాదుల రమణయ్య, హోటల్ మమత ప్రక్కన, ట్రంకురోడ్-కావలి; వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, ఆత్మకూరు.

సులభవాయిదాలలో మీకు లభిస్తున్నాయి.
ఈనాడు బజాజ్ వాహనాలు (అతి తక్కువ వడ్డీతో)



వివరములకు! ఫోన్: 6167
ప్రేమ ఆటో
వేదాయపాళెం-నెల్లూరు.

సెప్టెంబర్ ఆఖరుకు సోమశిల రిజర్వాయర్ నిండా నీళ్ళు!

జిల్లా రైతాంగానికి ఒక చల్లటి శుభ వార్త విన్పిస్తున్నారు, సోమశిల ఎస్. ఇ. శ్రీ వి. నారాయణరాజు; సెప్టెంబరునాటి కల్లా సోమశిల ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమౌతుందని చెప్తున్నాడాయన. నెల్లూరుజిల్లా రైతాంగానికి ఇంతకంటే తియ్యటివార్త, చల్లటి శుభ సమాచారం ఇంకొకటి వుండదు.

ఏనాటి కల మన సోమశిల! ఈనాటికి తుదిమెరుగులు దిద్దుకునే దశకు వచ్చిందంటే ఎవరికైనా సంతసమే కదా! సోమశిల ప్రాజెక్ట్ నిర్మాణం పనుల్లో రెండు కోట్లకుపైగా గుటకాయ స్వాహా చేశారని గతవారం మేము ప్రచురించిన వార్తపై సూపరింటెండింగ్ ఇంజనీరు వివరణ ఇస్తూ, ప్రాజెక్టుకు సంబంధించిన కొన్ని వివరాలు కూడా అందజేశారు.

సోమశిల ప్రాజెక్టులో గత సంవత్సరమే 18టిఎంసి నీళ్ళు నింపెట్టారు. దాని ఫలితంగానే గత ఏడాదిలో నెల్లూరు, కోవూరు డెల్టాలలో వేలాది ఎకరాల పైరు ఎండిపోకుండా కాపాడుకునే వీలు కల్గింది. పైపెచ్చు ఈ సంవత్సరం ఎండలు ఇంత మిడిమేళంగా కాస్తున్నా పెన్న ప్రవహించే పరిసర గ్రామాలు, నెల్లూరు టౌను వంటి ప్రాంతాలలో కూడా భూగర్భ జలమట్టం పాతాళానికి క్రుంగిపోకుండా, మంచినీళ్ళకు కటకట ఏర్పడకుండా వుండడానికి కూడా సోమ శిల రిజర్వాయర్‌లో నిల్వవున్న నీరే కారణమనడం అతిశయోక్తి కాదు.

> **ఎంత చల్లని వార్త!**

అయితే ఆ ప్రయోజనాలన్నీ ప్రాజెక్టు పూర్తి ఉత్పాదకశక్తిలో రమారమి పాతిక వంతు మాత్రమే వినియోగించడం వల్ల లభించినవి. సెప్టెంబరు నాటికి పూర్తి ఉత్పాదకశక్తి వినియోగిస్తామని ఎస్ ఇ గారు నమ్మకంగా చెప్తున్నారు.

> **ప్రాజెక్టుపనుల్లో స్వాహా జరగనేలేదని వాదిస్తున్నాడు ఎస్ ఇ**

సోమశిల ప్రాజెక్టులో ప్రధానమైన డ్యామ్ నిర్మాణం ఎప్పుడో పూర్తి అయింది. ఇప్పుడు చేయవలసిందల్లా నీళ్ళను రెగ్యులేట్ చేసే గేట్ల నిర్మాణం; నీట మునిగిపోయే భూమిని స్వాధీనం చేసుకోవడం మాత్రమే! ఇవి రెండూ ముగిస్తే సోమశిల ప్రథమదశ పరిపూర్ణమైనట్లే లెక్క. రెండవదశలో ఆయకట్టు స్థిరీకరణ, కాలువల నిర్మాణం; నెల్లూరు, సంగంలో ఆనకట్టల మరమ్మత్తులు, పంటకాల్వలలో చెరువులలో పూడికతీయడం వంటి పనులు చేపట్టవలసి వుంటుంది.

భూసేకరణ కార్యక్రమం కూడా దాదాపు పూర్తి కావస్తుంది గేట్ల నిర్మాణానికి సంబంధించి మొత్తం 12 గేట్లు అమర్చాలట. గేట్ల అమరికకు చాలా పటిష్టమైన కాంక్రీట్ సపోర్టులు నిర్మించవలసివుంటుంది. 12 గేట్ల అమరికకు 13 స్తంభాలు నిర్మించాలి. వీటిలో ఇప్పుడు 4 స్పాన్‌లు దాదాపుగా ముగింపు దశకు వచ్చాయట. వాటితో వెంటనే రెండు గేట్లను నిలకెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిపైన రోడ్డు బ్రిడ్జి కూడా కట్టేశారు. జూన్ నాటికి మరొక ఆరు స్పాన్‌లు, జులై కి తతిమా 4 స్పాన్‌లు పూర్తవుతాయట. ప్రభుత్వ భాగస్వామ్యం కల్గిన నిర్మాణ సంస్థ తుంగభద్ర స్టీల్ ప్రాడక్ట్స్ ఈ నిర్మాణ బాధ్యతను చేపట్టివుంది. ఆగస్టు ఆఖరకు గేట్లనిర్మాణం పూర్తిచేసి వాటి పనితీరును ప్రదర్శించి చూపులామని ఆ సంస్థ ఇంజనీర్లు వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి వున్నారట.

గేట్లు అమర్చడం పూర్తయితే సోమశిల ప్రాజెక్టులో దాదాపు 52 టి ఎం సి ల నీళ్ళు నిలుస్తాయి. నెల్లూరు కోవూరు డెల్టాలకే

-కారవ 11వ పేజీలో

విజయమహల్ రైల్వేబ్రిడ్జికి అసలు ప్రతిపాదనే లేదట!

నెల్లూరు, కావలి, గూడూరులలో రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి, శాసనసభ్యుడు శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డికి కేంద్ర రైల్వేల మంత్రి మాధవరావు సింధియా ఒక సమాధానం పంపించారు. విజయమహల్ గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంనుండి ఎటువంటి ప్రతిపాదన అందలేదని, అల్నే కోవూరు, సూళ్ళూరుపేటలలో ఓవర్ బ్రిడ్జిల విషయంలోకూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపలేదని సింధియాగారి సమాధానం. గూడూరు అండర్ బ్రిడ్జి పని కొనసాగుతున్నదని, కావలి ఓవర్ బ్రిడ్జి ప్లాను త్వరలో పూర్తిచేసి, పని చేపట్టగలమని అయన శ్రీనివాసులురెడ్డిగారికి వ్రాసిన లేఖలో వుంది.

రాజస్థాన్‌కు నెల్లూరు బాలికల జట్టు

అచట పుట్టిన చిగురుకొమ్మైన చేవ అన్నట్లు నెల్లూరు బాలికలు తమ ప్రతాపాన్ని రాజస్థాన్ లో ఎగురవేయబోతున్నారు. జూన్ 10 నుండి 16 వరకు రాజస్థాన్‌లోని భిల్వారాలో జరిగే జాతీయ జూనియర్ బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనడానికి నెల్లూరుజిల్లానుండి ప్రప్రథమంగా 5 మంది బాలికలు ఎంపిక అయినారట; జిల్లా బాస్కెట్ బాల్ సంఘం కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి తెలియజేస్తున్నారు. బాలికల పేర్లు చిత్ర, ఇందిర, రజని, శైలాపద్మిని, సునీత. ఈ చిన్నారులకు అభినందనలు.

సింహపురి

సింహపురి సింహాలు

ఎస్. వి. యూనివర్సిటీలో ఎం.ఎస్.సి. స్టాటిస్టిక్స్‌లో అత్యధిక మార్కులు పొందిన నెల్లూరు విద్యార్థులు ఎ. బాలసుబ్రహ్మణ్యం, గోవిందరాజులు మెమోరియల్ గోల్డ్ మెడల్, ఎస్ శ్రీనివాసమూర్తికి దక్షిణ ప్రొఫెసర్ ఎం. వి. శాస్త్రి అవార్డు లభించాయి. మొన్న 12 తేది ఎస్. వి. యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్ జోషి ఈ అవార్డులు ప్రదానం చేశారు, డిగ్రీలో వీరిద్దరు వి. ఆర్. కాలేజి విద్యార్థులు.

అనాథ స్త్రీలకు స్వయంఉపాధి

నెల్లూరుజిల్లాలో, ప్రత్యేకించి నెల్లూరు టౌనులో మైనారిటీ అనాథ స్త్రీలకు స్వయం ఉపాధికల్పనాపథకం క్రింద కుటీరపరిశ్రమలు స్థాపించుకోడానికి బ్యాంకుల ద్వారా ఋణాలు ఇప్పిస్తారట.

అల్నే వార్షికాదాయం ఐదువేలకన్నా తక్కువవున్న పేదమైనార్టీలకు ఉచితంగా ఇండ్లస్థలాలు ఇస్తారట. ఇతర వివరాలకు బాసుకాసులోని శ్రీ సర్వోదయ కాన్వెంట్ అడ్రసులో తనను కల్సుకోవచ్చునని శ్రీ హామ్మిన సుబ్రహ్మణ్యం తెలియజేస్తున్నారు.

.కారవ 11పేజీలో



UPTRON (20")

- Most popular B&W model in India
- Double speakers
- Double shutters with lock
- Impressive laminated cabinet
- Facility for tone control
- Audio recording facility

VIDEO VISION
GADDAMVARI ST., Trunk Road
NELLORE - PHONE: 5577

కోచింగ్ మహమ్మారి కావలికాలేజినీ ఆవరిస్తూంది!

కావలి జవహర్ భారతి యాజమాన్యం ఒకవైపు తమ కళాశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దాలని కలలు కంటుంటే, ఇంకొకవైపు అధ్యాపక సిబ్బంది దీన్ని ఉద్యాన్ని క్రయకేంద్రంగా మారుస్తున్నారని కొందరు విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారు. లెక్చరర్లలో కోచింగ్ సెంటర్లు, ట్యూషన్ల వ్యామోహం ప్రబలిపోయి, కాలేజీలో చదువు చెప్పే అభ్యాసానికే సమయం లేదట.

విద్యార్థులకు ట్యూషన్లనే మార్చియా మత్తుమందు రుచి చూపించి, వారిని తమకు బానిసలుగా చేసుకున్న ఘనత మొదటగా నెల్లూరు వి ఆర్ కాలేజి లెక్చరర్లది. పది పదిహేనేళ్ళ క్రితం కామర్స్ గ్రూప్‌లో ప్రారంభమైన ఈ ట్యూషన్ల మహమ్మారి, అన్ని క్లాసులకు, అన్ని సబ్జక్టులకు విస్తరించి కోచింగ్ సెంటర్లుగా, రెసిడెన్షియల్ కాలేజీలుగా రూపాంతరం చెంది చదువును ఖరీదైన వస్తువుగా మార్చివేసింది.

ఆ మహాకోరిక లెక్చరర్లు నెల్లూరులో పక్కు మాసి తెరిచే వ్యవధిలో లక్షలకు లక్షలు ప్రోగు చేసుకొంటున్న వృత్తు తాము మాత్రం ఎందుకు దూరకుండాలని కాలేజీ జవహర్ భారతి అధ్యాపకులూ ఈ దరువుకు మక్కువున్నారట. సైన్సు గ్రూపులలో

ఏది దీనికి వైద్యం

అధిక కాలం అయ్యేవార్లు తమ ఇళ్ళదగ్గర చదువుల అంగళ్ళు తెరిచారట. ఫలితంగా వారికి కాలేజీకి వచ్చే తీరిక వుండడంలేదు; వచ్చినా క్లాసులో పుస్తకం తెరిచేంత ఓపిక వుండడంలేదట. ఆర్థికంగా స్తోమత వుండే విద్యార్థులకు ఏ ఇబ్బందీలేదు. కాని కాలేజీ ఫీజులు కట్టడానికే కటకటలాడే మధ్యతరగతి కుటుంబీకుల పిల్లల పాట్లు చెప్పనలవి కావడంలేదు. వాళ్ళకు కాలేజీలలో చదువు చెప్పే దిక్కులేదు; ట్యూషన్లకు వెళ్ళే ఆర్థిక స్తోమతలేదు. ఈ ఏడాది జవహర్ భారతి ఇంటర్మీడియట్ ఫలితాలలో మరీ వెనకపడిపోవడానికి ఇదే కారణమంటున్నారు.

కొందరు లెక్చరర్లు ఏకంగా నెల్లూరు కోచింగ్ సెంటర్లలో నౌకరీలు చేస్తున్నారట. కాలేజీలో జీతం తీసుకుంటూనే, మధ్యాహ్నం నెల్లూరుకు వచ్చి, రాత్రికి తిరిగి వెళ్ళుతారట. గంటల తరబడి కోచింగ్ సెంటర్‌లలో పనిచేసి వారు ఇక కాలేజీకి వచ్చి ఏమిచదువు చెప్పగలరు! రెక్టారుగారు మందలించబోతే ఒక్కరూ మాటవినలేదట.

రెక్టార్‌గారూ, లెక్చరర్ల డబ్బుయావతో కాలేజి ప్రమాణాలు దిగజారి పోవడం, విద్యార్థులు నష్టపోవడం సమంజసంకాదు. చేతికందివచ్చే డబ్బును కాలదన్నుకోవడం లెక్చరర్లకు మనస్కరించదు. అందుకు మనం తప్పు పట్టలేము. ఉభయతారకమైన పరిష్కార మార్గమేదో మీరే ఆలోచించండి!

శివ విష్ణు సంవాదంలో చిక్కిన లేబూరు ఆర్ టి సి బస్సులు!

లేబూరీయులు ఆర్టీసి బస్సును శివ విష్ణు సంవాదంలో పెట్టేసి; చివరకు విజయం సాధించారట. ఇదాక్రమం జెట్టిదనిన లేబూరు పశ్చిమ ఎల్లన విష్ణాలయం, తూర్పువైపున శివాలయం వున్నాయి. ఆర్టీసి బస్సు ఈ రూట్లో తిరిగే ప్రయాణీకులదగ్గర రూపాయిఅరవైపైసలు వసూలు చేస్తుండేది. అయితే ఈమధ్య అకస్మాత్తుగా ఛార్జిని 2.25 కు పెంచేశారట. దాంతో విష్ణాలయంవైపువారు నరుములు బిగించి, ఆర్టీసిపై ఒత్తిడి తెచ్చి ఛార్జీని మళ్ళీ 1.60 కి తగ్గించమన్నారట. అంటే విష్ణాలయం వైపునుంచి శివాలయంవద్దకు రావడానికి 1.60, ఇటునుంచి అటుపోవడానికి 2.25 అయ్యింది. శివాలయంవైపు వారు ఇదెక్కడి అన్యాయం అంటూ అధికార్లను నిలదీయగా ఇటుకూడా ఛార్జి 1.60 కి తగ్గిస్తూ ప్రయాణీకులకు వరమిచ్చేశారట. దాంతో కథ సుఖాంతమైంది. డివిజనల్ మేనేజరు శ్రీ జయశంకర్, రెండో డిపోమేనేజరు శ్రీ సుధాకర్‌గుప్తాగార్లకు లేబూరీయులు కృతజ్ఞతలు చెబుతున్నారు.

జిల్లావార్తలు

చిల్లకూరు పంట కుప్ప దగ్ధం

చిల్లకూరులో 18 తేదిరాత్రి చిల్లకూరు పెంచలయ్య అనేహరిజనుడికి చెందిన పంట కుప్ప తగులబడి పోయింది. మూడువేలు నష్టం. గూడూరు అగ్నిమాపక దళంవారు వెళ్ళి మంటలనార్పి వేశారు.

నర్రవాడ ఆలయం

నర్రవాడ శ్రీ వెంగమాంబ దేవస్థానం శిథిలావస్థలోవుండగా విజయవాడ వాస్తవ్యులు పచ్చవ చినవెంగయ్య కుమారుడు లక్ష్మయ్య గ్రానైట్ రాళ్ళువేయించి గర్భగుళ్ళను, ప్రహరీగోడను బాగుచేయించారు. ఆలయ పునఃప్రతిష్టాపన సందర్భంగా ఈనెల 25 నుండి 27 వరకు కళ్యాణం, యజ్ఞంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయం 1940 లో పచ్చవ పాపయ్యచే నిర్మించబడింది. ఏటా జ్యేష్ఠమాసంలో ఇక్కడ తిరునాళ్ళ జరుగుతాయి.

దారచే కడవైపోతున్న ఈరోజుల్లో, లక్ష్మయ్యగారు ఒక సత్కార్యం నిర్వహించారు.

సిద్దారెడ్డిపాళెం క్విజ్

దగదర్తి మండలం సిద్దారెడ్డిపాళెంలో వయోజన విద్యాకేంద్రం అభ్యాసకులకు జిల్లా ఫీల్డ్‌పబ్లిసిటీవారు ఇటీవల క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. 26 మంది మహిళలతోసహా మొత్తం 80 మంది ఎంతో ఉత్సాహంగా క్విజ్‌లో పాల్గొన్నారు. వీరిని అయిదు గ్రూపులుగా విభజించి మాతా శిశు సంక్షేమం, అంటువ్యాధుల నివారణ, పశు సంవర్ధన, పోషకాహారం, రాజకీయాలలో క్విజ్ జరిపారు.

కార్యక్రమాన్ని చెన్నూరు సెక్టర్ వయోజనవిద్యా పర్యవేక్షకుడు శ్రీ టి. మాల్యాద్రి నిర్వహించారు. విజేతలకు ఫీల్డ్‌పబ్లిసిటీ అధికారి శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్ బహుమతులిచ్చారు. గ్రామస్తులకు ఉచితంగా మొక్కలు పంచారు.

దోచుకోవడమేకాదు- దుడ్డుకర్రలతో బాదుతున్నారు

కావలి టౌన్‌లో దొంగపోరు శృతి మించి పోతూంది. ఒకవైపు విపరీతమైన ఉక్కపోత; దానికితోడు కరెంటుకోత; పీటన్నింటినీ మించిన దొంగల బెడద..... ఒకదానికొకటి తోడై రాత్రిపూట ఇళ్ళలో నిలవడం కష్టమై పొరులు ఆరుబయట, మిద్దెలమీద పడుకోకతప్పడంలేదు. దొంగలకిది భలే అనువైన పరిస్థితి. ఆరుబయట మంచాలమీద నిద్రపోతున్న ఆడవారి మెడలలోని బంగారు నగలను తెంచుకొని పోవడం, ఎవరైనా మెలకువ వచ్చి కేకలు వేయడానికి ప్రయత్నిస్తే దుడ్డుకర్రలు తీసుకొని బాదడం అలవాటైపోయింది.

ఇక మామూలు దోపిడిసంగతి చెప్పనే అవసరంలేదు. కనుమర్లవారివీధిలో అమరావారివీధిలో అమరా సుబ్బారావు

-తరువాయి 10వ పేజీలో

గూడూరు మైకాపరిశ్రమ పతనాన్ని నిర్దేశిస్తున్న ఎం. ఎం. టి. సి. సంస్థ

మైకా వ్యాపారాభివృద్ధికోసం, క్రమబద్ధీకరణకోసం ప్రభుత్వం స్థాపించిన ఎం. ఎం. టి. సి. గూడూరు కార్యాలయం మైకావ్యాపార పతనాన్ని నిర్దేశిస్తున్నదని ఆలజడిగావుంది. గూడూరు అభ్రకం గనుల దీనస్థితి, వ్యాపారంలో గుత్తాధిపత్యం చెలాయిస్తున్న ఈ ప్రభుత్వసంస్థ పనితీరులను వర్ణించదమంటే రామాయణం కాదు వ్రాలు వ్రాయడమే అవుతుంది. చిన్న చిన్న వార్తలతో ఆ దుస్థితిని విప్పి చెప్పడం దుర్లభం. ఎంత పెద్ద వ్యాసాలు వ్రాసినా అధికారులకు చీమకుట్టినట్లుకూడా వుండదు. గనుల యజమానులు ఢిల్లీదాకా పోరాటాలు నడిపినా రానిమార్పు, పత్రికల వల్ల వస్తుందని ఎవరూ ఆశించరు. అయినా వున్నకష్టం పదిమందితో చెప్పుకోవడంలో కొంత తృప్తివుందికదా. ఒక స్మాల్‌మైకా డీలరు గోడు వినిపిస్తున్నాడు-వినండి!

ఎం. ఎం. టి. సి. సంస్థ, మైకాడీలర్ల నుంచి ఎగుమతికి అర్హమైన మైకాలో 60 శాతం కొనుగోలుచేయవలసి వుంటుందట. అయితే ప్రస్తుతం వారు 35 శాతం మించి కొనడంలేదు. చిన్నచిన్నడీలర్ల సరకు పెద్ద మొత్తంలోనిల్చిపోయి పలునష్టాలకు గురౌతున్నారట. మరీ దుర్మార్గమైన విషయం - తూకంలోదోపిడి. ఎం.ఎం.టిసిసంస్థ సాధారణంగా 50 కిలోల ప్యాకెట్లలో ప్యాక్‌చేసి తూకంవేస్తారట. ఈ తూకంలో ప్రతి ప్యాకెట్టుకూ కనీసం 500 గ్రాముల వ్యత్యాసం వస్తున్నదని మైకాడీలర్ల ఆరోపణ. అధికారులదృష్టికి ఎన్నిసార్లు ఈవిషయం తీసుకవెళ్ళినా పరిస్థితిలో మార్పులేదట. పైగా తూకంవేసేసమయంలో ప్రతి ప్యాకెట్టుకూ కూలీలకు ఒక రూపాయి లెక్కన మామూలు సమర్పించుకోవలసి వస్తుందట.

స్ప్లిటింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ తదితరుల పనులకు కూలీలను నియమించడంలో అధికారుల నిర్లక్ష్యంవల్లకూడా తాము ఎంతో నష్టపోతున్నామని డీలర్లు వాపోతున్నారు. దాదాపు 40 మంది కూలీలను ఎం ఎం టి సి ఇందుకోసం వినియోగిస్తున్నదట. అందులో పదిపదిహేను మంది వయసుమళ్ళిన ముసలులని, వారికి కళ్ళుకూడా సరిగా కన్పించక స్ప్లిటింగ్ పనులలో ఎంతో సరకు చెడిపోతున్నదని చెప్తున్నారు. ఈ పనులలో నిపుణతకల్గి, చేయడానికి పనిదొరక ఖాళీగావుండే కూలీలు ఎందరోవుండగా, ముసలులను పెట్టి వ్యాపారంఎందుకు నష్టపరచాలన్నది వీరి ప్రశ్న!

గూడూరు మైకా వ్యాపారం కూడా దీనస్థితిలో వుంది. యజమానులు గనులుతెరచి నష్టపోవడంకంటే, మూతవేసి సుఖపడడం మంచిదనే నిస్పృహలో వున్నారు. మైకా పరిశ్రమపై ఆధారపడి జీవిస్తుండిన వందలాది కుటుంబాలు ఇప్పుడు చెట్టుకొకరు పుట్టకొకరుగా చెల్లాచెదరైపోయాయి. ఈదశలో ప్రభుత్వము, ప్రభుత్వ సంస్థలు మైకా వ్యాపారాన్ని పునరుజ్జీవింప చేయడానికి కృషిచేయాలేకాని, దాన్ని మరింత అణగద్రొక్కేరీతిలో వ్యవహరించడం దారుణం.

గూడూరు న్యూస్

పోలీసు శిక్షణ

గూడూరు, సైదాపురం, ఓజిలి, మనుబోలు మండలాల పోలీసులకు మొన్న 19 తేది గూడూరు డి. ఎస్. ఆర్. కమ్యూనిటీ హాలులో శిక్షణా తరగతి నిర్వహించారు. సబ్‌కలెక్టర్ శ్రీ రేమాండ్ పీటర్ అధ్యక్షించారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ పూర్ణచంద్రరావు, నెల్లూరు రూరల్ సి. ఐ. శ్రీ ఎం. వి. రావు, గూడూరు డి. ఎస్. పి. శ్రీ పద్మారావు, సి. ఐ. వై. సత్యనారాయణ మొదలైన వారు మాట్లాడారు. ఎస్. పి. గారు ఎప్పటి మాదిరే ఉపన్యాసంలో చురుకుదనం

-తరువాయి 10వ పేజీలో

శ్రీ రామకృష్ణా యాత్రాస్పెషల్ సర్వీస్

డోర్ నంబర్ 7/27 గోపురంవీధి

రంగనాయకులపేట, నెల్లూరు-524 001

40 నుండి 45 రోజులు

సంపూర్ణ ఉత్తర దేశ యాత్రలు

కాశి, గయ, నేపాల్, కేదార్‌నాథ్, బదరీనాథ్, నైమిశారణ్యం ద్వారకలు, సోమనాథ్, బొంబాయి, పండరీపురంలతోసహా

జులై 4 తేదిన నెల్లూరు, తిరుపతి నుండి

3 టయిర్ రైల్వే కారేజిలు బయలుదేరును

పూర్తి వివరములకు సంప్రదించండి

కె.జి. కృష్ణమూర్తి, ఆర్గనైజరు

నాణ్యతకు మన్నికకు ప్రఖ్యాతిగాంచిన

ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన

ECTV, APEL TV, KELTRON TV

లకు అనుమతి పొందిన సేల్స్ & సర్వీస్ డీలరు

గాయత్రి ఎలక్ట్రానిక్స్

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి అధునాతన సర్వీస్ కేంద్రం

ఇండియన్ బ్యాంక్ ఎదురుగా

ట్రంక్‌రోడ్' నెల్లూరు-524 001

ఫోన్ : 6273

అన్నిరకములైన కలర్ టీవీలు. వీసీఆర్‌లు

సర్వీస్ చేయబడును.

నెల్లూరు రాజకీయాల్లో
విమర్శకుడు

రామానాయుడు జయంతి

జమీన్‌రైతు స్థాపక సంపాదకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట రామానాయుడు జయంతి సభ జూన్ 8 వతేది సాయంత్రం 6.30 గంటలకు నెల్లూరు టౌన్‌హాలులో జరుగుతుంది. 'ఉదయం' దినపత్రిక ప్రధాన సంపాదకుడు డాక్టర్ దాసరి నారాయణరావు సమకాలీన పత్రికా రంగంపై ప్రసంగించి, రామానాయుడు అవార్డును స్వీకరిస్తారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి ఈసభకు అధ్యక్షత వహిస్తారు.

జమీన్‌రైతు పాఠకులు, ప్రకటనకర్తలు, అభిమానులందరికీ ఇదే మా ఆహ్వానం.

మహానాడుకు పోటా పోటీ వసూళ్ళు

మహానాడుకు ముడుపులు చెల్లించడానికి జిల్లాలోని తెలుగుదేశం ముఖ్యులు పోటీలు పడి, క్యూలో నిల్చారట. ముఖ్యమంత్రి తనకు ఎవరెంత పెద్దమూటలిస్తే వారినంత ఘనంగా మెచ్చుకుంటున్నారన్న పోటీకి బయటకు పొక్కడంతో విజయవాడకు వెళ్ళినవారు కూడ అనుమేయాల పేర నెల్లూరుతిరిగివచ్చి అదరా బదరా మూటలు కట్టుకొని తిరిగి వెళ్ళారని తెలుస్తున్నది. వీరిలో ప్రథముడు, జి. ప్ర. ప. ఛేర్మన్ శ్రీ దేగావారసింహారెడ్డి అంటున్నారు. రిజర్వుడు మండలమైతే పదివేలు, సాధారణ మండలాధ్యక్షులు లక్ష పాతిక వేలు లెక్కన ఇవ్వాలని ఛేర్మన్ కోటా విధించారట.

టౌనులోని పెద్ద పెద్ద కాంట్రాక్టర్ల దగ్గరకూడా అందినంతవరకూ దాదాపు 4 లక్షల రూపాయల ముడుపులతో ఆయన రాత్రికి రాత్రే వెళ్ళిపోయాడట.

మునిసిపల్ ఛేర్మన్ శ్రీ టి. రమేష్ రెడ్డికూడా పెద్దమొత్తమే చేతపట్టుకొని వెళ్ళారని తెలుస్తూంది. మునిసిపాలిటీలో అధికార్ల జాతాలను 18 నుంచి హఠాత్తుగా 16 కి పెరగడానికి ఇదే కారణమంటున్నారు. నిజం దేవుడికెరుక!

ఇంటర్ ఫలితాలు

సీనియర్ ఇంటర్ ఫలితాలు అందినంత వరకు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్‌లోనివి ఫస్ట్‌క్లాసులో పాసైనవారి సంఖ్య:

కాలేజి	హాజరైన వారు	ఉత్తీర్ణులు	శాతం
కోట వుమన్స్	47	24(8)	51
జవహర్‌భారతి (కావలి)	710	366(129)	54
విడవలూరు	169	60(6)	26
సూళ్ళూరుపేట	175	64(18)	37
గూడూరు.			
ఎస్. కె. ఆర్.	251	97(18)	39
డి. ఆర్. డబ్ల్యు	120	81(17)	67
నర్రవాడ	59	33(5)	56
వెంకటగిరి	—		
విశ్వోదయ	186	74(10)	42
కావలి ఎబిఎం	186	46(6)	34
ఉదయగిరి	119	36(6)	30
వింజమూరు	130	84(19)	65
బుచ్చి	159	84(15)	58

జనార్దనరెడ్డి విమర్శ- ఎస్. పి. జవాబు

ఎప్పుడూ అధికారుల పనితీరుపై బహిరంగంగా పల్లెత్తుమాట అనరని కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి హఠాత్తుగా ఎస్. పి. శ్రీ పూర్ణచంద్రరావుపై విరుచుకపడ్డారు! పెళ్ళకూరు మండలంలోని చిల్లకూరు గ్రామంలో 16 మంది హరిజన హత్యకు సంబంధించి ఎస్. పి. పూర్ణచంద్రరావు తెలుగుదేశంవారిని కొమ్ము కాస్తున్నారని, కాంగ్రెస్‌వారిని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. హత్య చేసింది కాంగ్రెస్‌వారని పిర్యాదు. అయితే చెప్పులు గిలిన వారిలో కాంగ్రెస్‌వారులూ వున్నారట. ఎస్. పి. మాత్రం దేశం వారి మాటలే విని, కాంగ్రెస్‌వాళ్ళిచ్చిన కంప్లైయింట్‌నుకూడా రిజిస్టరు చేయలేదని కాపు రక్షణకోరితే నిరాకరించారని, పైగా కాళహస్తి ఎమ్మెల్యే శ్రీ వెంకురెడ్డి కాంగ్రెస్‌వాదంతరవున రాయబారం వెళ్ళితే. నీపైకూడా అనుమానంవుంది. నిన్నూ అరెస్టుచేస్తాను అని బెదరించాడని జనార్దనరెడ్డి విమర్శించారు.

ఈ విమర్శకు శ్రీ పూర్ణచంద్రరావు 27 తేది ఉదయం దాదాపు రెండు గంటల సేపు సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు. ఆయనలో ఆవేశంపాలు ఎక్కువైనట్లుంది. ఉద్రేకంతో ఊగిపోయారు, పత్రికా విలేఖరుల సమావేశంలో! నా కెవ్వరి మెప్పు అవసరంలేదు, నేను ఏ పార్టీని లెక్క చేయను, ఎవ్వరి సహాయం కోరను, నాకేమీ ఆస్తిపాస్తులులేవు, నేను ప్రజల అధికారిని, వారి మెప్పు లభిస్తేరాలు. నేను బదలీల కోసం తెలుగుదేశం చుట్టూ ఏమీ తిరగడంలేదు; చిల్లకూరు కేసులో నేను ఇద్దరి వాదనలూ విన్నాను, స్వయంగా వెళ్ళి పరిస్థితులు చూశాను; ఇరుపక్షాలకీ న్యాయం చేస్తున్నాను; ఎమ్మెల్యేను నేను బెదరించలేదు; ఎమ్మెల్యేలనెట్లా గౌరవించాలో నాకు తెలుసు, 37 ఏళ్ళ సర్వీసు వుంది నాకు... ''ఈ ధోరణిలో ప్రవాహంలాగా సాగిపోయింది ఆయన ఉపన్యాసం.

జనార్దనరెడ్డి అన్నాడని కాదు కాని, సాధారణంగా ఎస్. పి గారిపై కాంగ్రెస్ వాదులలో, ఇతర ప్రతిపక్షాలలో అసంతృప్తి వుంది. ఆయన తెలుగుదేశం వాదులనే చేరదీస్తున్నాడన్న పిర్యాదులు తరచూ వినిపిస్తున్నాయి. పూర్ణచంద్రరావుగారు ఈ చెడ్డపేరును క్రియాత్మకంగా రూపుమాపుకుంటే అందరూ సంతసిస్తారు.

చక్కెర ఫ్యాక్టరీ ఛేర్మన్

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ పాలకవర్గం ఎన్నికలు జూన్ 27 తేది జరుగుతాయి. ఈ సంవత్సరంతోటి గత మూడు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతులు ఓటర్లు. అర్హతగల జాబితా మొత్తం 26 వేల గ్రోయింగువారిగా ప్రకటించబడిందికూడా. వీరిలో మొత్తం 986 మంది జాబితాలు సభ్యులుంటారు. అక్షేపణలు, చెప్పులు, తొలగింపులద్వారా తుదిజాబితా జూన్ 8 తేది ప్రకటించబడుతుంది. వీరు చేర్మన్‌ను, 18మంది డైరెక్టర్లను ఎన్నుకోవాలి; ఫ్యాక్టరీ ఉద్యోగులనుండి మరొక డైరెక్టరు ఎన్నికవుతారు. డైరెక్టర్లలో 9 మంది కోవూరు తాలూకానుండి, నలుగురు బుచ్చితో కలిపి నెల్లూరు తాలూకానుండి ఎన్నిక కావలసివుంది.

గతంలో ఎన్నికలన్నప్పుడు అభ్యర్థులుగా ఇద్దరు రంగంలో దిగారు. శ్రీ సోమంతు సుబ్బారెడ్డి, శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి. అప్పుడు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు రెవిన్యూమంత్రిగా రామారావుకు పాదపూజ చేస్తుండినాడు; సుబ్బారెడ్డి తెలుగుదేశం అభ్యర్థి అని ప్రకటించాడు. సుబ్బారెడ్డిమాత్రం తాను తెలుగుదేశీయుణ్ణని చెప్పుకోలేదు; చెప్పుకోవడానికి చెప్పుకోకపోవడానికి పార్టీ అభ్యర్థిత్వాలు లేవుగదా! సుబ్బారెడ్డి తెలుగుదేశం అభ్యర్థి అని శ్రీనివాసులురెడ్డి ప్రకటించినందువల్ల సహజంగా బాలకృష్ణారెడ్డికి కాంగ్రెస్ ముద్ర పడిపోయింది. ఉభయ మిత్రులకు సంకటంలేకుండా అప్పుడు ఎన్నికలు వెనక్కుపోయాయి.

ఈసారి ఎన్నికల సమయానికి రాజకీయాలుకూడా మారిపోయాయి. శ్రీనివాసులురెడ్డి ఎన్టీఆర్ పాదసేవ వదిలేసి రాజీవ్‌గాంధీకి హారతి పడుతున్నాడు. గత పర్యాయం గట్టి పోటీదారనుకున్న మేనకూరు బాలకృష్ణారెడ్డి రంగంనుండి వైదొలగాడు. కాంగ్రెస్ సేవకుడనండి, శీనయ్య సైనికుడనండి, స్వతంత్రుడనండి-సామంతు సుబ్బారెడ్డి పోటీలో వున్నాడు. ఈయనకు తెలుగుదేశం ప్రత్యర్థి వుండబోడు. శ్రీ బెజవాడ ఓబులురెడ్డి దేశం అభ్యర్థిగా వుండవచ్చునంటారు. లేదా. శ్రీ తిక్కవరపు రామానుజులురెడ్డికూడా తెలుగుదేశం అభ్యర్థిత్వంకోసం వుబలాటపడుతున్నాడటగాని, అతనికి అది అందకపోవచ్చు. అనాడు తెలుగుదేశంలో శ్రీనివాసులురెడ్డిమాటకు ఎదురులేకుండా వుండింది కాబట్టి ఓబులరెడ్డి విషయంలో అప్పుడు పాపిరెడ్డిమాట చెల్లలేదుగాని; ముఖ్యమంత్రి ఇప్పుడు పాపిరెడ్డికి చెవి పిప్పి చేస్తాడు. పైగా పాపిరెడ్డిగారు దసన్న మహానాడులో రామారావుకు సగింరిచట్లుగా ''నంట్లో ఇటాలియా - బయట ఇటాలియా'' అని తన సహజ దమ్యార ధోరణిలో ప్రధాని రాజీవ్‌గాంధీని విమర్శించారుకూడా. పాపిరెడ్డిగారికి మరీ అంత ముఖ్రప్రీతిగా మాట్లాడే స్వభావం కాదనుకోండి; ఆ యిన వుపన్యాస ధోరణిలో ప్రధానిన్యానికి ఎన్టీఆర్ కగిన వాడనే రైట్ దొర్లివుండినా వుండవచ్చు. అందువల్ల చక్కెర ఫ్యాక్టరీ ఎన్నికలలో తెలుగుదేశం సహాయ సానుభూతులు ఓబులరెడ్డి వర్గానికే వుండవచ్చు.

కాని రామారావు వ్యామోహము, తెలుగుదేశం ప్రభావము పనిచేయడానికి ఇదేమి సామాన్య ప్రజలకు సంబంధించిన ఎన్నిక కాదు. వెయ్యిమంది చెరకు వుత్పత్తిదార్లకు పరిమితమైన ఎన్నిక. అందువల్ల పార్టీ బలంకంటే వ్యక్తిగతమైన పలుకుబడి ప్రభావాలే ఎక్కువగా పనిచేస్తాయి. అటువంటి సందర్భంలో ఓబులరెడ్డిగారి అవకాశాలు చాల తక్కువేమోననిపిస్తుంది. ఓబులరెడ్డి పేరు ఈ మధ్య వినబడడమేగాని అంతకుముందు ఈశ్వరమ్మగారుగదా వెలుగులో వున్నది.

సామంతు సుబ్బారెడ్డికి కమిటీ అధ్యక్షుడుగా సమర్థుడని, సహాయకారిఅనే మంచి పేరువుంది; అనుభవం వుంది; చెరకురైతు ప్రతి ఒక్కరితో స్వంత పరిచయముంది; చాలకాలంగా ప్రతికూలంగా వుండిన మేనకూరువారి అనుకూలతేకాదు సహాయ సహకారాలుకూడా వున్నాయి; రెండు తాలూకాలలో విస్తృతమైన రాజకీయ స్నేహబంధు సంబంధాలున్నాయి: అన్నిటికీ మించి ఏ పదవిలోనైనా నిస్వార్థంగా కరు సమర్థంగా పనిచేయగలడనే సదభిప్రాయముంది. శీనయ్య సైన్యం ఎటూ ఆయనకు చేస్తుంది; కాంగ్రెస్ అభిమానులకూ విధి లేదు. గునుపాటి, జనార్దనరెడ్డి జె. కె. వర్గాలంతా ఆయన్నే బలపరుస్తున్నారు. అందువల్ల ఛేర్మన్ రాన్పు సామంతుదే కావచ్చునని పలువురి నమ్మకం. తథాస్తు!

బుచ్చి రాజకీయాలు కూడికలు తీసివేతలతో సమానం. ఒకప్పుడు సామంతు సుబ్బారెడ్డికి దొడ్ల వారు అనుకూలం; శ్రీమతి బెజవాడ ఈశ్వరమ్మ జిల్లాపరిషత్తు సభ్యురాలుగా సుబ్బారెడ్డిగారి వల్లనే ప్రతిపాదితురాలై నామినేషన్లో వచ్చింది. అప్పుడు మేనకూరువారు సామంతుకు బద్ధ

—కొరవ 7 వ పేజీలో

ఫోన్: 7373 - 3386

శాంతినికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందినది.

మిలటరీ కాలనీ — నెల్లూరు-4.

మా తొమ్మిది సంవత్సరముల అనుభవముద్వారా, విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా-తల్లిదండ్రులు, కోరికననుసరించి- ఈ విద్యా సంవత్సరము నుండి-8 వ తరగతి ప్రారంభించుచున్నాము...ఉన్నత ప్రమాణాలతో-అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును...సీట్లు పరిమితం...ఎల్. కె. జి. నుండి 8 వ తరగతి వరకు వెంటనే మీ పిల్లలకు సీటును రిజర్వు చేసుకోండి. వ్యాన్ సౌకర్యము కలదు. అప్లికేషన్ ఫారములకు, వివరములకు- పాఠశాల ఆఫీసులో సంప్రదించండి.

PHONE: 3372

కమ్మని రుచికి, సువాసనకు....

విజయ వక్కపొడి

సాటి మరొకటి లేదు *

విజయ వక్కపొడి

ట్రంకురోడ్డు-నెల్లూరు

మీ పిల్లలు దూరాభారం బడికి పోవాల్సిన అవసరంలేదు

మీ వాకిట్లోనే అన్నిటా మంచి స్కూలు

ది నెల్లూరు పబ్లిక్ స్కూల్

(To be affiliated to CBSE-DELHI

చాకలివీధి-వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు-524 001

అడ్మిషన్లు ప్రారంభించబడినవి

LKG, UKG, 1st Class

6th, 7th, & 8th క్లాసులు మాత్రమే

"పిల్లల మార్కులు కాదు వారి చదువులనూచి

వారి మంచినడపడే మా విద్యావిధానం"

కె. రవీంద్రనాథ్‌రెడ్డి, B.Com. B.L. B.Ed.

కరెస్పాండెంట్

దాసరి నారాయణరావు

(మొదటిపేజీ తరువాయి)

న్నాడు. పాలకొల్లు స్థాయిలోనే మిత్రులకు రంగస్థలముపై నాటక ప్రేక్షకులను మెప్పించుకున్న దాసరి, కళాకారుడిగా ఒక గుర్తింపు పొందడానికి ఎంతో శ్రమించవలసి వచ్చింది. ఎన్నో విఫల ప్రయత్నాలను సాగించవలసివచ్చింది. మద్రాసు సినిమా కంపెనీలలో తన ప్రతిభ, పాండిత్యాలను ప్రదర్శిస్తూ, ఎందరెందరినో ఒప్పిస్తూ, మెప్పిస్తూ నెలల తరబడి కాలం గడిపాడాయన. సహజంగా తనకబ్బిన, తాను సానబెట్టుకున్న విద్యలతో సంబంధం లేని వ్యాపకాలెన్నో చేపట్టాడు.

చిట్టచివరకు, దారా సమయము అయన లోని కళాకారుడ్ని, అత్యంత ప్రతిభావంతుడైన రచయితను లోకానికి పరిచయం చేసింది. అతిస్వల్ప నిర్మాణ వ్యయంతో, కేవలం కథాబలము, దర్శకత్వనిపుణతలను మాత్రమే నమ్మి నిర్మించిన అచిత్రం దాసరి దశనే మార్చివేసింది.

అప్పటినుంచి దాసరినారాయణరావుకు వెనుకచూపేలేదు. ఆయన భవిష్యత్తు చాలా కాలం బంగారుబాటపై నడిచింది. సీత, సంసారం-సాగరం, ఓసెనిమీ తిరిగిచూడు వంటి ప్రయోగాత్మక ప్రయోజనాత్మక చిత్రాలద్వారా మేధావి వర్గాన్ని ఆకట్టుకుంటే, మేఘసందేశం, ప్రేమాభిషేకాలతో సగటు ప్రేక్షకుడి నుంచి నీరాజనాలందుకున్నారు.

రేపు ఆగస్టు 15 విడుదలకానున్న చిత్రంతో ఆయన శతచిత్ర దర్శకుడౌతాడు. ఇప్పటివరకు నిర్మించిన 98 సినిమాలలో 74 శతదినోత్సవాలు చేసుకున్నవే! రజత, స్వర్ణోత్సవాలు, ప్లాటినం జూబిలీలుకూడా అయనకు మామూలే! దక్షిణ భారతదేశంలో ఇప్పుడు సంఖ్యాపరంగా, ఒకప్పుడు సామాజిక స్పృహ కలిగిన చిత్రనిర్మాణపరంగా దాసరితో సరితూగగలిగిన దర్శకులు అతికొద్దిమంది.

సినిమారంగంలో ఉజ్వలంగా వెలుగు ప్రకాశించిన దాసరి నారాయణరావు కీర్తిని సుస్థిరము, శాశ్వతము చేస్తున్నది ఆయన 'ఉదయం' దినపత్రిక! తెలుగు పత్రికాలోకంలో 'దాసరి' బాగా వ్యాప్తిపడింది. తారాజువ్వలాగా దూసుక వెళుతున్న ఈనాడువ్యాప్తికి, వేగానికిరమ్మతిరిగి వెంటపోటీపడిన శక్తివనిపత్రికలమరిద్దేలేని, గోదాలోకి దింపింది ఉదయమే! తెలుగు పత్రికారంగలో కంప్యూటర్లువంటి ఆధునిక ప్రింటింగ్ సాంకేతికపరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టిన ఘనతకూడా ఉదయానిదే.

మార్కెట్‌లోకి ప్రవేశించిన తొలిదినాలలో, అత్యధిక సర్క్యులేషన్ గల పత్రికగా ఉదయం నిలదొక్కుకుంటున్నది. అయితే ఆ తర్వాత పత్రిక నిర్వాహణలో ఎదురైనచిక్కులు, వివాదాలు; ఆర్థిక ఇబ్బందులు ఉదయం స్పీడుకు బ్రేకులు వేశాయి. పత్రికను నడిపితీరాలన్న పట్టుదల, చిత్తశుద్ధి, దీక్ష దాసరిలో పుష్కలంగా వుండబట్టే అవాలానిష్టాం లాటికి ఉదయం తట్టుకొని నిలవగలిగిందిగాని, మరొక నిర్వాహకుడైతే చేతులెత్తేసి వుండేవాడే!

అందరిమాదిరి దాసరి కేవలం పేరుకు సంపాదకుడు కాదు. స్వంతంగా సంపాదకీయాలు వ్రాయడం ఆయనకు అలవాటు. పత్రిక మేకప్ దగ్గర నుంచి వార్తా సేకరణ నుంచి ప్రతి చిన్నవిషయాన్నీ తరచు పర్యవేక్షించడంద్వారా పత్రిక సంపాదక వర్గంలో ఆయన భాగస్వామ్యం సంతరించుకున్నారు.

దాసరి వ్యక్తిగతంగా అతి ఉదారుడు. చేతిలో కాసులుండాలేకాని, చేతికి ఎముక లేకుండా దానధర్మాలు చేయడానికి వెనుకాడరు. కళాకారుడిగా, సంపాదకుడుగా, రచయితగా, పత్రికా నిర్వాహకుడిగా, వ్యక్తిగా, దాతగా ఆంధ్రదేశంలో అగుణిత ఖ్యాతి సంపాదించినవారు దాసరి నారాయణరావు. అందుకే ఆయనకి వీరాభిమానులు అవార్డు.

నెల్లూరుముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

శత్రువులు; ఇప్పుడు మేనకూడువారు మిత్రులు, దొడ్లవారు శత్రువులు. ఈ కత్తిక్రీడలు మాత్యకు కారణమేమిటో? కాలమా? మీగోలే రాజకీయమా? సోమంచు దూరదృష్టా?—ఏదైనాకానీ, మంచి పరిణామమే!

ఉష్ణోగ్రత

ఈ వారం నెల్లూరు నగరం ఉష్ణోగ్రత వివరం =

తేదీ	డిగ్రీలు
21	99.6 ఫా॥
22	108.1½ ,,
23	104.9 ,,
24	106.7 ,,
25	—
26	108.4 ,,
27	108.7 ,,

జనార్దనరెడ్డి

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 26 తేదీ ఇటీవలం రైడింగుకు గురైన చిల్లకూరు (పెళ్ళకూరు మండలం) సందర్శించి, క్షతగాత్రులైన కాంగ్రెస్ వాదులను పరామర్శించి నెల్లూరుకువచ్చి తిరుగా 27తేదీ ప్రొద్దున్నే హైదరాబాదు చేరుకున్నారు.

ఆయన మళ్ళీ 30 తేదీ నెల్లూరు వచ్చి జి.కాం. సమావేశంలో పాల్గొంటారు; 31, 1 జిల్లాలోనే వుంటారు; 2 తేదీ తిరుపతి; 3 తేదీ నెల్లూరుకువచ్చి రాత్రికి హైదరాబాద్ వెళ్ళుతారు.

టి. వి. లో చంద్రశేఖరం

84 ఏళ్ళ కుర్రవాడైన మన మేకప్ మర్మయోగి డాక్టర్ వైద్యుం చంద్రశేఖరం మే 29 తేదీ ఒకసారి; జూన్ 16 తేదీ మరోసారి టి. వి. లో దర్శనమివ్వబోతున్నారు.

29 తేదీ పగలు 11-35 గంటలకు 'ఐసా భీ హోతా హై' అనే శీర్షిక క్రింద ఆరు నిమిషాలు; జూన్ 16 తేదీ ఉదయం 7-45 కు A Face in the Crowd అనే శీర్షిక క్రింద పదమూడు నిమిషాలు చంద్రశేఖరంగారిని వివిధ రూపాలలో మనం చూడవచ్చు. 16 తేదీ కార్యక్రమం ఏ కారణంచేతనైనా ప్రసారం కాకుంటే, అదే కార్యక్రమం 23 తేదీ అదే టైంకు ప్రసారమవుతుంది.

ఒక ఆంధ్రస్టేజీ నటుడ్నిగూర్చి ఢిల్లీ దూరదర్శన్ కార్యక్రమాలు ప్రసారం చేయడమనేది ఇదే ప్రథమం; అ అదృష్టం మన శ్రీ చంద్రశేఖరంకు - అంటే మన నెల్లూరీయులకు- లభిస్తున్నది. ఇంత పెద్ద వయస్సులోకూడా వుత్సాహం కించిత్‌కూడా తరగని చంద్రశేఖరంగారినిచూస్తే చిత్రమేస్తుంది.

కాని నెల్లూరులోని టి.వి. ప్రేక్షకులకు జూన్ 16 తేదీ ఉదయం కార్యక్రమం చూచే అవకాశం వుండదు - ఉదయం 6 నుండి 9-30 వరకు విద్యుత్ సరఫరా వుండదుగనుక!

అమెరికాలో గ్రాడ్యుయేషన్

శ్రీ జనార్దనరెడ్డి కుమారుడు భరత్ Designing in Graphics లో పున్నతవిద్యకై అమెరికాకు నిన్నో మొన్నో పోయినట్లుంది; అప్పుడే రెండేళ్ల గడిచాయి; ఆ ప్రత్యేక కోర్సులో భరత్ పట్టభద్రుడు కావడమేకాదు; పట్టా చేతికి వచ్చీరాకముందే అక్కడే నెలకు 2500 డాలర్ల వుద్యోగాన్నికూడా చేపట్టాడట. ఇంకా పెద్దవుద్యోగానికి ప్రయత్నిస్తున్నాడట. పెదపులుకుట్టో సోదరుడ్ని కలుసుకొని అమెరికా జీవితాన్ని పరిశోధలు అనుభవించడానికి గౌతమ్, అశోక్‌లు ఈరోజు అమెరికా ప్రయాణమై పోతున్నారు.

రాజకీయాలలోకాని, ఇతరత్రాగాని జనార్దనరెడ్డి అదృష్టవంతుడుకావచ్చునేమో కాని, సంతానానికి సంబంధించినంతవరకు మహదృష్టశాలి అనే చెప్పాలి. అయనకు నలుగురు కొడుకులైతే నలుగురినీ రాజకీయాలకు పరామతదూరంలో వుంచాడు; చదువుతప్ప మరో ధ్యాస లేకుండా పెంచాడు. పెద్దబ్బాయి ఇంజనీరింగు పట్టభద్రుడై చేతికందివచ్చాడు; రెండవఅబ్బాయి భరతుడిపేరు-అమెరికాలో గ్రాఫిక్స్ డిజైనింగులో పట్టభద్రుడయ్యాడు; గౌతమ్, అశోక్‌లో ఒకరు ఢిల్లీలో, ఒకరు మద్రాసులో బాగుగ్గా చదువుతున్నారు. ఈ పలుగురికీ రాజకీయాలన్నా, క్రీడాజ్ఞీయవాదులన్నా అలెర్జీ! అపపిల్లలులేరు. విద్యావినయగుణ సంపన్నులైన సంతానానికి మించిన సంపద ఏముంది తల్లిదండ్రులకు.

ఒక్క జనార్దనరెడ్డేకాదు, ఇటువంటి బుద్ధిమంతులైన బిడ్డల్ని కల్గిన ఎవరైనా ధన్యులేగదా!

దుర్గవరంలో కాంగ్రెసీయుడిహత్య

వాకాడుమండలం దుర్గవరం గ్రామంలో 27 తేదీ ఉదయం జి. సుబ్బయ్య అనే అదుంధలీయుడ్ని, అదుంధలీయులే కత్తితో పొడిచి చంపారట. సుబ్బయ్య గ్రామంలో కాంగ్రెస్ వర్గానికి చెందినవాడు. చంపింది తెలుగుదేశీయుడట.

జిల్లాలో తెలుగుదేశం పార్టీ హత్యారాజకీయాలను మరీ ఇంతగా ప్రేరేపిస్తున్నదేమిటి? వినాశకాలపు విపరీతబుద్ధులాఇవి?

పేకాటవీరుల అరెస్ట్- పోలీసులకు గిట్టుబాటు?

నెల్లూరుటౌనులోని ఒకలాడ్జిలో పేకాట ఆడుతున్న 20 మంది యువకుల్ని మొన్న 24 తేదీ పోలీసులు అరెస్టుచేశారు; వారి దగ్గర 16 వేలు చిల్లర డబ్బుకూడా దొరికినట్లు కేసు పెట్టారు. ఈ పేకాటవీరులలో రాజకీయనాయకులు, ప్రముఖులు వున్నారని దినపత్రికలు కొప్పులుకట్టి ప్రచురించాయికాని విచారిస్తే అందరూ స్టోన్‌హవున్‌పేట వైశ్యయువకులేనని తేలింది. ప్రముఖుడని చెప్పుకోదగినవాడు ఒక్కడూలేడు. పోలీసులు వీరందరినీ వివస్త్రులను చేసి సెల్‌లోకుక్కారట. చట్టంపరిధిదాటి ఇటువంటిజులుం ప్రదర్శించడాన్ని ఖండించాల్సిందేగాని, ఈ సిగ్గుచేసే శిక్షతోనైనా ఆయువకులు ఆ వ్యసనానికి దూరంగా వుండగల్గితేబాగుంటుంది.

ఈదాడిలో పోలీసుకు దొరికింది 16 వేలుకాదు, లక్షా అరవైవేలని పదంతి. లెక్కలోచూపని అలవాట్లిల్లర ఖాకీజేబుల్లోకి పోయిందని గుసగుసగావుంది. సి.ఐ. గారూ ఇది నిజమా? మీదృష్టికివచ్చిందా?

మరణం

ఆర్టీసిలో ఉన్నతోద్యోగం చేస్తూ రిటైరైనచేసి హైదారాబాద్‌లో అత్యాధునిక ప్రింటింగ్ ప్రెస్ నెలకొల్పిన స్నేహశీలి శ్రీ ఓడూరు మురారిరెడ్డి (49) 16 తేదీ మరణించారు. తడ మండలం చేనిగుంట గ్రామస్తుడాయన. ఆర్టీసిలో వున్నప్పుడే పశ్చిమ జర్మనీ, బ్రిటన్ దేశాలకు వెళ్ళి ప్రింటింగ్ టెక్నాలజీలో ఉన్నత శిక్షణ పొంది వచ్చారు.

మురారికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. అయన మరణంతో వారి కుటుంబమేకాదు, అంత పెద్ద ప్రెస్సు దిక్కులేనిదై పోయింది. వారి కుటుంబానికిమా ప్రగాఢ సంతాపం!

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు (19-5-88తేది)		3.21 టి.ఎం.సి.
కనిగిరి రిజర్వాయరు	,,	19.0 అ.
నెల్లూరు చెరువు		13.0 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	1860.00
బి. ఆర్. 30		1700.00
2608		1600.00
మసూరి		2100.00
పెసలు	100 కి.గ్రా.	660.00
మినుములు	,,	480.00
పిల్లి పెసలు	,,	846.00
ఉలవలు	,,	160.00
వేరుసెనగకాయ	40 కిలోలు	280.00
(పుట్టి మసూరు రూ 2660.00)		
వేరుసెనగనూనె	10 కి. గ్రా.	186.00

★

నెల్లూరు 1వ అ॥డి॥ము॥ కోర్టులో

E. P. No. 233/81

O. S. No. 176/68

స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ -డి హో

Vs.

తదం వెంకటరామిరెడ్డి -జె.డి.అర్.

— వేలం ప్రకటన —

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పైకోర్టువారి ఎదుట తేది 8-6-88 ఉదయం 10 గం॥ మొదలు సాయంత్రము 5 గం॥ లోపల వేలం వేయబడును. పాటదారులు హాజరై పాట పెట్టుకొనేది.

షెడ్యూలు: నెల్లూరు రి॥డి॥ ఇందుకూరుపేట తాలూకా బ్రహ్మదేవం గ్రామంలోని ప్రతివాది తాలూకు భూమి మొత్తం య 1-60 ట్లు మాత్రం

అయిటం నం. 1 పట్టా నం. 440, సర్వే నం. 849-43 894-50 విస్తీర్ణం య 1-00 హద్దులు తూ) చింతా నారాయణరెడ్డి భూమి ద) టి. లక్ష్మినర్సారెడ్డి భూమి, ప) యం. పట్టాభిరామిరెడ్డి భూమి ఉ) రోడ్డు

డి హో విలువ రు. 1500/-

అమీనా విలువ రు. 3500/-

అయిటం నం, 2 పట్టా నం. 848, సర్వే నం. 578 విస్తీర్ణం య 0-05ట్లు

డి హో విలువ రు. 100/-

అమీనా విలువ రు. 200/-

అయిటం నం. 3 పట్టా నం. 579, విస్తీర్ణం య 0-55 ట్లు

డి హో విలువ రు. 1000/-

అమీనా విలువ రు. 1000/-

2, 3 అయిటములకు హద్దులు : తూ) వల్లూరు కాలువ ద) యం. సుబ్బారెడ్డి వగైరాల భూములు, ప) పంటకాల్వ ఉ) రోడ్డు

-J. C S. అమర్‌నాథ్
అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడరు

కోవూరు డి॥ము॥ కోర్టులో

O.P.NO 15/88

తొట్టెంపూడి రమణమ్మ -పిటిషనరు

రెస్పాండెంట్లు : Nil-

జనరల్ నోటీసు

పిటిషనరు యొక్క చెల్లెలు తొట్టెంపూడి ప్రకాశరావుకు చెందిన పెన్షను గ్రాంటు తీసుకొనుటకును వారసు డాక్యుమెంటు 'Succession Certificate' ను ఇప్పించవలెనని పిటిషన్ పెట్టినందున ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదాఅగు తే 16-6-88 ది పగలు 10-30గం॥లకు పై కోర్టులో హాజరై తెల్పుకోవలెను లేనిఎడల ఎక్సుపార్టీగా తీర్మానింపబడును.

వాయిదా: తే 16-6-88

M. శ్రీనివాసులురెడ్డి,
పిటిషనరు తరఫు అడ్వకేటు

CROWN-TV

COLOUR-B & W TV'S

Authorised Dealers: PHONE : 5428

STEREO SOUNDS

(TV'S & HOME APPLIANCES)

16/1087-E, TRUNK ROAD. NELLORE-1

OUR SERVICE TELLS THE DIFFERENCE

శుచికి - రుచికి - శుభ్రతకు

నీలిమ రెస్టారెంట్

శాకాహార, మాంసాహార భోజనం

నర్తకి బార్ & రెస్టారెంట్

(పేదసైజు) హాబ్గాన్ సర్వీస్ కలదు.

వి. వి. సెంటరు - నెల్లూరు

వేణికన్యకుమారి
ఇంగ్లీష్ మీడియం స్కూల్
2-6-1988

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రూ. 50-00
ఆరునెలలకు ,, 26-00
విడిప్రతి ఒక్క రూపాయి

కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు 579/1982
F. P. 80/1986

పోలంరెడ్డి నారాయణరెడ్డి .వాది
పులి యల్లమందయ్య -ప్రతివాది

ఈ నెంబరులో యందు క్రింద వివరింపబడిన స్థిరాస్తిని యీ కోర్టువారివలన తే 18-8-1988న యాలము వేయబడును కావున పాటదారులు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు

కావలి సబురిజిష్టరులో చేరిన కావలి మండలము యిలాకా మద్దూరుపాడు గ్రామంలో నెం 149 పట్టా మెట్ట సర్వే 67/1 య 7-71 సెంట్లలో య 3-00లు లేక 1-214 హె.సి. గలభూమికి హద్దులు
(తూ) తిప్పాడు సుదర్శనమ్మ భూమి
(ద) ప్రతివాదిభార్య వెంకమ్మ భూమి
(ప) కొండా బుచ్చన్న వగైరాల భూమి
(ఉ) ప్రతివాది శాలాకు భూమి
యీలోని య3-0 లేక 1-214 హెక్టేరుభూమి యీ ఆస్తిని తే 31-8-1981 న కావలి సహకార భూమి తనఖా బ్యాంకు వారి పేరటకి రూ 5000-00, రు 2000-00. మొత్తం రూ 7000-00 లకు 100కి సం॥1కి రూ 9-50 చొ॥ను ప్రతివాది వ్రాసియిచ్చిన రెండు తనఖా పత్రములకు అసలు ఫాయిదాలు సుమారు రూ 8500-00 లకు లోబడి వారి క్రయము రూ 2000-00 భూమి యొక్క విలువ అమీనా ఖరీదురూ 1500-00
.వి. వి. శేషగిరిరావు.
వాది అడ్వకేటు.

ఇల్లు అమ్మబడును

తిప్పరాజువారి వీధిలోని ద్రోణంరాజువారి వీధిలో వుండే 17 అంకణాల కట్టుబడి కలిగిన కొత్తఇల్లు అమ్మకమునకు సిద్ధముగా నున్నది. క్రింది అడ్రసును సంప్రదించండి.

యమ్. ప్రభాకరరెడ్డి
14/188 కాపువీధి-నెల్లూరు.

చెల్లదు

నెల్లూరు తాలూకా వెముడుగుంట మజరా ఉరాన్ ఖార్ గ్రామ సర్వేనంబరు 614/1 పట్టానంబరు 425 గల భూమి పరిష్కారం జిల్లా అడిషనల్ జడ్జిగారి కోర్టులో 10/88 నంబరున కేసు జరిగి కోర్టువారు 17-8-88వరకు అనుకూలముగా తీర్పు ఇచ్చినారు. నా భూమిని నాకు 17-8-1988 వరకు లోగానారు స్వాధీనము చేయవలసి ఉత్తర్వులు ఇచ్చినారు. అందు వలన ఆ భూమిని ఎవరైన కొనుగోలుగాని తనఖాగాని అగ్రిమెంటుగాని చేసుకున్నచో చెల్లదు.

షేక్ రహిమాన్

శివారెడ్డి పద్యాలు

పెట్టుబడిదారులు

కిట్టటట్ల కవి చెప్పిపోతోరావు
కొంతవరకు, వుండి కొద్దిగాను,
వరకాలు వుండి తర్వాత చూతొద్దు
ప్రస్తుతాన్ని మందు వద్దులేదు.

కాంతి విలయమాయె స్వర్ణాలయము స్వర్గ
తుల్యమాయె పీడలాలగిపోయె
నీదు రాజనీతి! నీనిప్పు లాఠీని!
ఏమనందు పొగడపెట్టులుందు!

ఎవరు కాంగ్రెసోరు

ఎక్కలాడు పీఠమెక్కియుక్కిడ మించె
పేదగాడవ యిదొక పెద్ద కార్యం!
కాంగిరేసు పార్టి కర్మ ప్రారబ్ధమ్ము
పూర్వ సంచితమ్ము పోవిలేదు

కత్తిలేని పచ్చికాంగి నాయకులార!
రాసుకారే గింర్కకర్తలార!
ఎప్పెనోరుబార ఏదేదో అన్నాను
వృద్ధజంబుకాన్ని పెద్ద తప్పు!

పొగ త్త

పొగడదగినవాణ్ణి పొగడాలె, తెగడాలె
తెగడదగినవాణ్ణి, తెలుసునీకు
కొన్ని అన్నిగాదు, కొంపదీస్తదసూయ
యింతకెవరు తాము ఏమినేము!

దుయ్యబడితె తప్పు, దూషిస్తె నేరమ్ము,
ఆడిపోస్తె చెడ్డ అంతెగాని
పొగడ్తె తప్పు: తప్పు! పొరపాటుబడ్డావు
క్రొత్తనీకు ప్రతిది గోలబాకు!

కమ్యూనిస్టులైన, కాంగ్రేసువారైన
అన్న రామరావు కాపులైన
మంచివారు నీతి మర్యాదగలవారు
రాపురావు కవికి దగ్గరోరు!

పాతచింతకాయ పచ్చడి

పాతచింతకాయ పచ్చడెన్నాళ్లైందో
వాల్మీకిరెడ్డి నమిలి యూరు
ఇంతకాలమునకు ఏనెట్లా చవిజూచ
అయ్యవార్ల చట్న అంతదీర!

విప్రసొమ్మకంటె విషము మేలన్నారు
బమ్మెర పోతరాజు, బ్రాహ్మణసొత్తు
అంటకండెబేస్తు అని మీ శివారెడ్డి,
ఇంతకేది సత్యం, ఏదసత్యం!

అరటిపళ్ళ బుట్ట

నవ్వుతాడుచూస్తె నన్నురమ్మంటాడు
అరటిపళ్ళబుట్ట! అందుకీడు
పనికిరాడు, సగము పల్లాడిపోయ్యాయి
బుగ్గగారికెదెట్ల తోసినోత్త!

ఎవడు తిననివాడు

రొడ్డిదార్ని బొయ్యి రోచుకుంటున్నారు
మాయమాట్లుజెప్పి మద్యుజల్లి
పల్లజలమోసపుచ్చి పరవాల తిన్నీర
చీఫ్‌మినిస్టుగారి కవికి స్నేహితుడెర!

కొల్లగొట్టు కోట్లుకోట్లు సంపాదించు
ముట్టజెప్పు కొంత మురళ కవికి
యింతొఅంతో, నీపై ఏదెడ్డ రాసీను
ఈగ వాలనీను ఎందియాడు!

★

జవహర్ భారతి

(2వ పేజీ కొరవ)

కౌన్సిల్ కలసి మొత్తం కాలేజి నిర్వహణ చూస్తాయి. వారికి ఇతరత్రా ఏ సంస్థతో సంబంధం వుండదు. కాలేజి స్థాయిలోనే సిలబస్ నిర్ణయం జరుగుతుంది. ప్రశ్నాపత్రాల రూపకల్పన, పరీక్షా పత్రాలు దిద్దటం వంటి పనులన్నీ కాలేజి స్థాయిలోనే జరిగిపోతాయి. స్పాట్ వాల్యుయేషన్‌తోపాటు, ఫలితాల ప్రకటనకూడా అక్కడే చేస్తారు. ఈ కాలేజిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు దేశంలోని ఏ ఉన్నత విద్యాసంస్థలోనైనా చేరడానికి అర్హులౌతారు. ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరిగినట్లు సందేహం కల్గితే రీవాల్యుయేషన్ కూడా కాలేజిస్థాయిలోనే చేస్తారు.

విద్యార్థులు తమ ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను పెంపొందింప జేసుకోవడానికి, సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యావిధానం మల్చుకోవడానికి, విద్యా కార్యక్రమాలు రూపొందించుకోవడానికి పూర్తి స్వేచ్ఛ వుంటుంది.

బిసిఎఆర్, బిసిఎమ్ ఎస్ఆర్ వంటి వ్యవసాయ, పారిశ్రామిక పరిశోధనా సంస్థల సహకారంతో కాలేజిస్థాయిలోనే పరిశోధనా కార్యక్రమాలు స్వతంత్రంగా నిర్వహించుకోవచ్చు. స్వల్పకాలిక డిప్లొమా కోర్సులను తనంతటతానుగా ప్రారంభించి, నిర్వహించుకోవచ్చు. ఎం.ఫిల్, పిహెచ్‌డి డిగ్రీల కోసం విద్యార్థులు పరిశోధనా కార్యక్రమం చేపట్టడానికికూడా వీలౌతుంది. బిఎ ఆనర్స్ వంటి కోర్సులను ప్రవేశ పెట్టుకునే వసతి వుంటుంది.

బోధనా పద్ధతులలో మార్పులుచేసుకునే స్వేచ్ఛకూడా కాలేజిదే! తెలుగు, ఇంగ్లీషు భాషల సిలబస్‌లో ఏ మార్పులైనా చేసుకోవచ్చు.

ఒక్కమాటలో చెప్పాలంటే విశ్వవిద్యాలయం కంటే విస్తృతమైన స్వతంత్రత, స్వేచ్ఛ కల్గిన విద్యాసంస్థగా ఈకాలేజీను రూపొందిస్తారు.

విద్యారంగంలో నూతనమార్పులు చేపట్టడానికి, కొత్త ప్రయోగాలు చేయడానికి ఇంత విస్తృతమైన అవకాశం కల్గిన ఈ స్వయం ప్రతిపత్తిని సద్వినియోగం చేసుకోవడానికి జవహర్ భారతీయులు ఉద్యుక్తులౌతున్నారు. రేపు నెలలో ప్రారంభం కానున్న విద్యాసంవత్సరంలోనే 'స్వయం ప్రతిపత్తి' విధానం అమలులోకివస్తున్నది. ఇందుకు నాందిగా ఈఏడాది ఈ కాలేజీలో బికాం ఆనర్స్, గ్రామీణబ్యాంకింగ్‌డిప్లొమా కోర్సులు, పిహెచ్‌డి, ఎం.ఫిల్. డిగ్రీల పరిశోధనకు పర్యవేక్షణ ప్రారంభమౌతున్నాయి. తర్వాత దశలవారీగా కంప్యూటర్ అప్లికేషన్స్, జర్నలిజం, టివి, రేడియోలకు సంబంధించిన మాస్‌కమ్యూనికేషన్స్ డిప్లొమాలు; బిఎ, బిఎస్‌సి ఆనర్స్ కోర్సులు ప్రారంభిస్తారట.

కాలేజి యాజమాన్య కమిటీలో నెల్లూరు మాజీ కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. శంకరన్, రిటైర్డ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్‌లను సభ్యులుగా చేర్చుకున్నారు. కమిటీలో దాతల ప్రమేయం తగ్గించడానికి వారి సంఖ్యను ఒకటికి తగ్గించివేశారు.

అటానమస్ కాలేజి విధానం అనేది కావలియులకు, మరీ ముఖ్యంగా జవహర్ భారతి సంస్థకు ఒక అపురూపవరం. దాన్ని సద్వినియోగం చేసుకోగల్గితే మొత్తం జిల్లాకే ప్రతిష్ఠ పెరుగుతుంది. ★

పినాకినీతీరం

(2వ పేజీ కొరవ)

సమస్యలు ఒకటి రెండు కాదు; అలోచనా నిమగ్నంలో గాలిలేని ఉగటుగం కాద అడుగున పడిపోయింది. టి.వి. లో 'ఆపరేషన్ బ్లాక్ థండర్'' చూరాను; ప్రధాని రాజీవ్‌ను నిత్యం చూస్తూనే వున్నాము 1984 లో ప్రధాని అయినప్పటికీ, ఇప్పటికీ శారీరకంగా ఆయనలో పెద్దమార్పు ప్రతిక్షణం మనసులో మెదలుతూనే వుంటుంది. అనాడు నవ్వులైకేక్య నవయవ్వనుడు; బుగ్గలు బూరెల్లా మిసమిసలాడుతూ వుండేవాడు; తలమీద జుట్టు పోవడం ప్రారంభమైందో లేదో కానీ కనపడేదికాదు; తలంతా ఒత్తుగావుండేది. మాట ఎప్పుడూ మృదువేననుకోండి, అయినా అనుకున్నది అనుకున్నట్లు తడబాటు లేకుండా మాట్లాడేసేవాడు. నడచినా, ఎత్తుఎక్కినా చెంగు చెంగున గంతులేసినట్లుండేది.

ఇప్పుడో: ఆయన స్వేచ్ఛాజీవికాదు; భద్రతా వలయంలో బందీగా మెలగాలి, తిరగాలి. సమస్యల సంక్లిష్టత, బాధ్యతల బరువు వయసుకు, అనుభవానికి మించినవి. దేశంలో ప్రతిరాష్ట్రమూ ఒకసమస్య; చుట్టుప్రక్కలున్న ప్రతిదేశమూ ఒక సమస్య. పార్టీ అంతరంగిక సమస్యలొకవైపు, విశ్వాస ఘాతకులుగా తయారైన ఆత్మీయులొక సమస్య, ప్రతిపక్షాల రాజకీయ సమస్య ఒకటయితే, బోఫోర్స్ వంటి లోకొత్తించే 'గోబెల్స్ ప్రచారాలు' మరొకసమస్య. దేశసమగ్రత, దేశ సమైక్యత ఒక జటిలసమస్యకాగా వ్యక్తిగత భద్రత మరో భయంకరసమస్య. ఇన్ని సమస్యలు విషసర్పాలుగా చుట్టూచేరి బుసలు కొడుతుంటే అన్నిటిని ఎదుర్కొని నిగ్రహించుకొని నిలబడగలుగుతున్నాడు రాజీవ్. ఈ కత్తిమీద సాముతో మనిషి సగమైపోయాడు; పీల్చుకపోయాడు; బుగ్గలు లోపలకుపోయ్యాయి; కణతలు గుంటలుపడ్డాయి, తల సగం బట్టతలఅయిపోయింది; మనిషి పూర్తిగానలిగిపోయాడు, అలసిపోయాడు; మాట ధాటిగాకాకుండా ఆచితూచి మాట్లాడుతున్నాడు. ''ఆపరేషన్ బ్లాక్ థండర్''నాటికి మనప్రధాని రాజీవ్ రూపం ఇదీ "ఆపరేషన్ బ్లూ స్టార్" అమ్మను బలిగొన్నది; "ఆపరేషన్ బ్లాక్ థండర్" విజయవంతంగా ముగిసిందనే సరికి ఒకవైపు సంతోషం, మరోవైపు ఏమవుతుందోనన్న ఆందోళన; మరోవైపు ఏమీకాకూడదు, స్వర్ణదేవాలయం నుండే కాక, పంజాబ్ అంతటినుండి దేశద్రోహులుగా మారిన సిక్కు వుగ్రవాదులను సమూలంగా ఏరివేసి, తాతను, తల్లిని మించిన నాయకుడని పించుకోవాలని ఆకాంక్ష!

ఇక ఇక్కడ చూద్దామా—ఏటా ఒక వేషం మారుస్తున్న ముఖ్యమంత్రి రామారావు ఆరుకోట్ల ప్రజలపేరుచెప్పి, అంతా హంఫట్ అంటున్నాడు; అంతా కైంకర్యం చేసేస్తున్నాడు. రాజులు, రారాజుల కాలాన్ని పునరుద్ధరించాలి; శాతవాహనుల వంటి రాజవంశాలవలె నందమూరి వంశాన్ని కూడా స్థాపించాలని వువ్విళ్లూరుతున్నాడు. కిలో రెండురూపాయల బియ్యం, జనతా వస్త్రాలు, శాశ్వతగృహాలు... తారకమంత్రంతో, పేదప్రజల ఉద్ధరణకు తాను అవతరించానని తంటెలేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను అటకలకునెట్టి, రాష్ట్రప్రజలకు చిప్పచేతికిస్తున్నాడు. అధికారానికి వచ్చిన నాటికి నేటికి మెరతోటి బలిసి పోయి, ఏకులమైద్యుడుగానో, మాంత్రికుడుగానో భయంకరమైన దృక్కులతో, ఆరుపులతో హడలుగొడుతూ వ్యంగరుపుడపోతున్నారు.

అతని ధైర్యం కాకుంటే, అతని సాహసం కాకుంటే ఆదిగోదాని లేకపోవడం అతని అదృష్టం కాకుంటే ప్రకృతి వైపరీత్యంతో, విద్యుచ్ఛక్తి కొరతతో, పారిశ్రామిక అధోగతితో, శాంతి భద్రతల దుస్థితితో రాష్ట్రం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటుంటే కోడి పందాలు, ఎద్దుల బల ప్రదర్శనలు, ముగ్గులపోటీలు, పిండివంటల పసందులతో కోట్లకు కోట్లు ప్రజాధనాన్ని ధారపోసి మహానాడుపేరులో వారంరోజులపాటు తన జన్మదిన పండుగను చేసుకుంటాడా? నోరుతెచ్చిన అనంతకాలపు, వందిమాగధులు, పుట్టుకానిసరైన అనుచరవర్గంకాకుంటే అద్దంతిరిగి మొహంమీద కొట్టగల ప్రతిపక్షాలువుండే అవకాశం ఈ మహానేరానికి వారికట్ట గలదా? సిద్ధాంతపరంగా నిజాయితీగా నిలబడినపార్టీ ఒక్కసి.పి.ఐ.అనేచెప్పాలి. మొదట పొరపాటుపడ్డా తర్వాత రామారావు నిజస్వరూపాన్ని ఎప్పటి కప్పుడు బట్టబయలు చేస్తున్న, సామాన్య ప్రజల భ్రమలు తొలగించడానికి విధాన పరంగా ప్రయత్నిస్తున్న పార్టీ ప్రస్తుతం సిపిఐ ఒక్కటే కనపడుతుంది. నంబూద్రిపాద్ మహానాడుకు రాకపోయినా, తానురాకపోవడానికి ఆయన చూపింది కుంటిసాకే అవుతుంది. తాను రాకుండా మోటూరు హనుమంతరావునో, రావు బాలగంగాధరరావునో పంపినందువల్ల తనపార్టీ ప్రాతినిధ్యం వహించి వచ్చే కదా!

అక్కడ ప్రధాని రాజీవ్ సమస్యలతో వుక్కిరిబిక్కిరై పోతున్నారు; దేశంకోసం ప్రాణాన్ని సైతం పణంగా పెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి రామారావు సామాన్య ప్రజలను మభ్యపెడుతూ, సరదాలతో రాష్ట్రాన్ని కైంకర్యంచేయడానికి పూనుకొంటున్నారు. పైగా దేశంలోని దేశవిచ్ఛిన్నకర శక్తులన్నిటితో, కుట్రలుపన్నుతూ దేశద్రోహిగా తయారవుతున్నారు.

ప్రజలు ఈబద్ధరిమధ్యతేడానుఏమాత్రమైనా గ్రహించగలుగుతున్నారా? గ్రహించి సముచితంగా వ్యవహరించకుంటే రాష్ట్రం గతి ఏమికావాలి? దేశం భవిష్యత్తు ఏమికావాలి? భద్రతా సంస్థలో అగ్రరాజ్యాలకు 'వీటో' పవర్ వున్నట్లు, నాటకుపాటువంటి తిరుగులేని అధికారం వుంటే రామారావు ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకొనివున్న మన రాష్ట్రానికి ఒక్కక్షణంలో విముక్తి కల్గించగలనుగదా అనుకొంటుండగా ఎండ బడింది!

పినాకినీ తీరాన్ని వదలి ఈ వారం యమునానుండి కృష్ణ తీరంవరకు విహరించవలసి వచ్చింది. వ్రాత అసందర్భము, అప్రస్తుతము అనుకుంటే క్షమార్హుడ!

N>R

పంచాంగం

మేనెల తిథులు

తే 28 శని ద్వాదశి సా. 4-07 గం.వ.
తే 29 ఆది త్రయోదశి సా. 4-38 గం.వ.
తే 30 సోమ చతుర్దశి సా. 5-08 గం.వ.
తే 31 మంగళ పూర్ణిమ సా. 4-10 గం.వ.

జూన్ నెల తిథులు

తే 1 బుధ పాడ్యమి వ. 3-11 గం.వ.
తే 2 గురు విదియ వ. 1-48 గం.వ.
తే 3 శుక్ర తదియ వ. 12-3 గం.వ.

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

హిందీ తారలపై ఆంక్షల విధింపు!

(మద్రాసు సినిమా వార్తలు)

హీరోలాని, హీరోయిన్ కాని ఎక్కువ చిత్రాలలో నటించడంవల్ల చిత్ర నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. దీనితో ఎంతో పెట్టుబడి 'బ్లాక్' అయి భారం అధికమవుతోంది. చిత్ర నిర్మాణ వ్యయయమూ అధికమవుతోంది. దీన్ని నివారించడానికి బొంబాయిలోని సెంట్రల్ సర్క్యూట్ సినీ అసోసియేషన్‌వారు తారలపై 'సీలింగ్' విధించారు. దీని ప్రకారం హీరో కాని హీరోయిన్ కాని ఒకే సారి 12 చిత్రాలకు మించి నటించడానికి వీలుపడదు. కాని ఈ 'గరిష్ట పరిమితి' ఆంక్ష ఎంతవరకు పని చేస్తుందో వేచిచూడాలిమరి.

టి.వి. లో జమున

అలనాటి నటీమణి జమున వృద్ధ కళాకారుల సహాయనిధి కోసం "శ్రీకృష్ణ తులాభారం" పౌరాణికనాటకాన్ని దూరదర్శన్‌లో పరిచర్మ నార్థం స్వీయదర్శకత్వంలో రూపొందిస్తున్నారు. మే31 రాత్రి7.45కి ప్రసారమయ్యే ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర సిమెంట్ వారు స్పాన్సర్ చేస్తున్నారు. దీనిపై వచ్చే ఆదాయాన్ని వృద్ధకళాకారుల సహాయానికి అందజేస్తారు జమున. ఇందులో జమున, అక్కిరాజు, సుందర రామకృష్ణ, సత్యనారాయణ, కె. గోపాల కృష్ణ, సీరజ మున్నగువారు నటించారు.

హిందీ నటిని మనువాడ బోతున్న హీరో

హిందీతార జుష్‌లాతో ఆ హీరో ఎంతో చనువుగా ఉంటున్నారని ముందు వార్తలు వచ్చాయి. ఆమెతో ఎక్కువగా కలిసి మెలసి తిరగడం కూడా కొందరి కన్నుకుట్టింది. ఇటీవలే వాళ్ళిద్దరూ వివాహం చేసుకోబోతున్నారని కూడా వినిపించింది. నివ్వెరపడిపోకండి. కమలహాసన్‌తో పోటీ పడుతున్న తెలుగు బిడ్డ ఎవరో! ఈ వార్త ఎంత మాత్రం నిజమో త్వరలో తేలిపోక తప్పదు కదా!

జూన్ 7 నుంచి బాలకృష్ణతో చిత్రం

జూన్ 7 వ పాటల రికార్డింగ్‌తో కొత్త చిత్రాన్ని ప్రారంభిస్తారు ఎస్. గోపాల రెడ్డి. ఇందులో నందమూరి బాలకృష్ణ హీరో. ఆయన పుట్టినరోజు జూన్ 10 న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది. దర్శకత్వం: కోడి రామకృష్ణ.

తాష్కెంట్‌కు తెలుగు చిత్రాలు

కళాతపస్వి కె. విశ్వనాథ్ దర్శకత్వంలో ఏడిద నాగేశ్వరరావు నిర్మించిన పూర్ణోదయావారి సాగర సంగమం, స్వాతిముత్యం చిత్రాలు రష్యన్ భాషలోకి అనువదించబడి విడుదలై, అక్కడి ప్రజల ప్రశంసలందుకున్నాయి. మే 22 నుంచి 30 వరకు తాష్కెంట్‌లో జరిగే పదవ తాష్కెంట్ చలన చిత్రోత్సవంలో ప్రదర్శింపబడడానికి పూర్ణోదయావారి సితార, స్వయంకృషి చిత్రాలు ఎంపికయ్యాయి. జాతీయ అవార్డులకు నోచుకోకపోయినా కొన్ని తెలుగు చిత్రాలు ఇలా అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శనకు ఎంపికఅవడం సంతోషించవలసిన విషయమేకదా! ★



"కృష్ణగారి అబ్బాయిలో" రమేష్‌బాబు, గౌతమి



కళ్యాణి ఫిలింస్ "పృధ్వీరాజ్"లో కృష్ణంరాజు

జ్యోతిలో మురళీకృష్ణుడు

భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ఎస్. గోపాలరెడ్డి ప్రజలవారి జాగాతెలుసు. అందుకే వరుసగా హిట్ చిత్రాలను అందజేయ గలుగుతున్నాడు. ఆ కోవకు చెందినదే ఆయన తాజాచిత్రం "మురళీకృష్ణుడు" కూడా. ఇందులో అక్కినేని నాగార్జున, రజని, మోహన్‌బాబు, గొల్లపూడి మారుతీరావు, షావుకారు జానకి, వై. విజయ, రావి కొండలరావు నటించారు. గణేష్ పాత్రో, సి. నారాయణరెడ్డి, కె. వి. మహా

—తరువాత 11 వ పేజిలో

తిరగబడ్డ తెలుగుబిడ్డ- తెలుగుప్రేక్షకుడికెందుకింత శిక్ష?

"తిరగబడ్డ తెలుగుబిడ్డ" చిత్రంపేరు చాలా గొప్పగావుంది. దీన్ని ఎవరూ కాదన లేరు.

ఈ చిత్రంపేరు వినగానే ఇదొక విప్లవాత్మక చిత్రమని భ్రమించే అవకాశముంది. కాని, ఇది పరుచూరి బ్రదర్సు వారి పేరుమోసిన కర్మాగారంలో తయారైన అతుకుల బొంత కథతో, నాసిరకం మాటలతో, ఎ. కోదండరామిరెడ్డి ప్రతిభావంతమైన మూసధోరణి దర్శకత్వంలో రూపుదాల్చిన మహత్తరమైన ముచనష్టపు చిత్రమిది. సెర్చిలైట్లు వేసి చిత్రమంతా గాలించినా ఏ ఒక్క అంశంలోనూ కించిత్తయినా కొత్తదనంకాని, ఉత్తేజంకాని కనిపించదు.

హీరో బాలకృష్ణ అభిమానులు ఈ చిత్రాన్ని విరగబడిచూస్తే చూడవచ్చుగాని, సామాన్య ప్రేక్షకుడు మాత్రం ఈ చిత్రానికి ఎందుకు వచ్చామా అని వాపోతారు.

రవితేజ (బాలకృష్ణ) గట్టి పోలీస్ ఆఫీసరు. మరానా రౌడీలకు కూడలియైన ఒక నగర పోలీస్‌స్టేషనుకు రవితేజను నియమిస్తారు. ఆ నగరమేయర్ శిశుపాల్ (రావు గోపాలరావు) నగరానికి ప్రథమపౌరుడే గాక ప్రథమ రౌడీకూడ. ఒకప్పుడు స్వాతంత్ర్య యోధులకు స్థావరమైన ఒక భవనంలో దొంగ ఆయుధాలను నిలువచేసి అమ్ముతుంటాడు ఈ మేయర్. రవితేజ శిశుపాల్‌ను పోలీస్‌స్టేషనుకు పట్టుకొచ్చి చితకబాదుతాడు. శిశుపాల్ పలుకుబడివల్ల రవితేజ ఉద్యోగం వూడుతుంది. కోర్టు ద్వారా మరలా ఉద్యోగం సంపాదించుకుంటాడు రవితేజ. మరలా శిశుపాల్‌పై ధ్వజమెత్తుతాడు. అతని ఆయుధ స్థావరాలను పట్టుకుంటాడు. శిశుపాల్ ఆట కట్టిస్తాడు. ఇదీకథ. ఈ కథకుతోడు హీరో ప్రేమకలాపాల కోసం ఒక హీరోయిన్ (భానుప్రియ) సెంటిమెంట్ కోసం ఒక సొంత చెల్లెలు (వరలక్ష్మి) ఇంకొక చెల్లెలు గాని చెల్లెలు (జీవిత) పాత్రలు చొప్పించారు.

చిత్రంలో ప్రతి సన్నివేశం చప్పగా వుంది. ప్రతి సన్నివేశంలోను రచయిత, దర్శకుల నిర్లక్ష్యం కనిపిస్తూవుంది. రవితేజకు ఉద్యోగం పోవటం మరలా కోర్టు ద్వారా రావటం తమాషాగా వుంటుంది. ఇందులో చూపిన ఆత్మహత్యలు, హత్యలు, కోర్టు కేసులు, కోర్టు సన్నివేశాలు హాస్యాస్పదంగా వున్నాయి. హీరో మోటారు సైకిలుపై ఆకాశానికి ఎగరటం, కార్లపై నుంచి ఎగిరించటం, లారీల క్రిందినుంచి దూసించటం లాంటి పాత సర్కస్ ఫీట్లు బోరు కొట్టిస్తాయి. చిత్రమంతా నత్త నడక నడుస్తుంది.

> చిత్ర సమీక్ష
>
> ★
>
> గిద్దలూరు గోపాలరావు

రవితేజ పాత్రను నడపడంలో దర్శకుని అశ్రద్ధ చాలా కనిపిస్తుంది. ఈ పాత్రలో బాలకృష్ణ చలాకీతనాన్ని పసలేని పొడుగాటి సంభాషణలు దెబ్బతీశాయి. రావుగోపాలరావు మామూలు విలన్ పాత్రలోకూడా వికృత నటన ప్రదర్శించి వికటంగా కన్పిస్తున్నాడు. డాక్టర్ పాత్ర నూతన ప్రసాద్ స్థాయికి తగింది కాదు. రానురాను హీరోయిన్ పాత్రలను హీరోతో శృంగారానికే పరిమితం చేస్తున్నారు. ఇందులోనూ భానుప్రియ గతి అంతే అయింది.

పరుచూరి బ్రదర్సు సంభాషణలు చప్పగా వున్నాయి. వేటూరి పాటల్లో "వెన్నెల్లు కాసింది రేయమ్మ" బాగుంది. దీనికి చక్రవర్తి బాణీకమ్మగావుంది. నందమూరి మోహనకృష్ణ ఛాయాగ్రహణం పర్వాలేదు. ★

శ్రీమతి చేవెట్టివనజాక్షమ్మ మహిళా జూనియర్ కళాశాల

కోట, నెల్లూరుజిల్లా

: పునః ప్రారంభము :

వేసవి సెలవుల అనంతరము కాలేజి 27-6-88 న పునః ప్రారంభింపబడును. Bi. C, EC గ్రూపులలో (తెలుగు మీడియం) ప్రవేశముకలదు.

10వ తరగతి పరీక్షాఫలితములు వెలువడిన 10 రోజులలోగా ప్రవేశ దరఖాస్తునకై రు. 5/- మరియు స్వంత చిరునామాగల కవరులో ప్రిన్సిపాల్ శ్రీమతి చేవెట్టి వనజాక్షమ్మ మహిళా జూనియర్ కళాశాల, కోట వారికి దరఖాస్తు చేసుకొనవలెను విద్యార్థినులకు హాస్టలు వసతి కలదు.

కరెస్పాండెంట్

కాలేజి కమిటీ



AVAILABLE IN WHITE, OASIS GREEN, LIGHT BLUE & BUFF COLOURS

ALLWYN

2000 SL REFRIGERATORS

SALES & SERVICE

BABU ELETRONICS

Kapu Street, NELLORE Ph.: 4212.

స్త్రీల పాలిట కల్పతరు!



లోధ్ర

ధారాళిత ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.

ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును మీ వ్యాధి వివరములతో పంపండి.

పేరు ....

చిరునామా ....

.... PIN ....

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రూ. 60.00

ఆరు నెలలకు „ 28.00

విడి ప్రతి ఒక్క రూపాయి

జిల్లావార్తలు

(3 వ పేజీ తరువాత)

అనే వ్యాపారస్తుని ఇంట్లో పట్టపగలు దొంగలు పడి పెద్ద మొత్తంలో బంగారు, వెండి వస్తువులు దోచుకున్నారు. అలాగే ప్రాంతంలో పద్మారెడ్డి రామానుజం అనే మెడికల్ షాపు యజమాని ఇంట్లో అడుగుపెట్టిన దొంగలు రామానుజాన్ని, ఆయన కొడుకుని బెదిరించి 10 సవర్ల నగలు ఎత్తుకుపోయారు. ఒక ఎలక్ట్రికల్ ఇంజనీరు సతీమణిని ఆదయ గిరి రోడ్డులో సాయంత్రం 7 గంటలప్పుడే నిలేసి మెడలోని 5 సవర్ల చంద్రహారాన్ని లాక్కుపోయారట. రామమూర్తి ప్రసాద్ అనే ఇద్దరు స్టేట్ బ్యాంకు ఉద్యోగుల ఇళ్ళలో ఒకేసారి పెద్ద మొత్తం దోచుకున్నారు. టంగుటూరివారిపేటలో ఒక అంధ్రాబ్యాంకు ఉద్యోగి దోపిడీకి గురైనారు. ఒక మునిసిపల్ కౌన్సిలరును రైల్వేస్టేషను దగ్గర నిలేసి, పగలు 10 గంటలప్పుడు 10 వేల రూపాయలు లాక్కెళ్ళారట. సబ్ కోర్టు ప్రక్కన ఒక ఎస్టేట్ ఇంటిని పట్టపగలే ఊడ్చిపారేశారు.

పుల్లారెడ్డినగర్‌లో పి. కోటయ్య అనే టీచర్‌ను దాదాపు 10 మంది బందిపోట్లు కర్రలతో బాదమోది ఇల్లు దోచుకున్నారు. ఇరుగు పొరుగువారు అడ్డం రాబోతే వారి మీద రాళ్ళు విసిరేశారట. ఈ బందిపోట్లంతా 30 ఏళ్ళ ప్రాయం వారేనని, నిక్కర్లు మాత్రమే తొడుక్కొని మూతికి నల్లగుడ్డలు కట్టుకుని వున్నారని చూసిన వారు చెప్పారు. కోటయ్యను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు.

కందలేరు ఉచిత మధుమేహ శిబిరం

కందలేరు డ్యామ్ ఆసుపత్రిలో డ్యామ్ ఇంజనీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 5 తేది ఆదివారంనాడు ఉచిత మధుమేహ (డయాబెటిస్) చికిత్స శిబిరం జరుగుతుంది. డాక్టర్ ఎన్. సత్యనారాయణమూర్తి రోగులకు వైద్యపరీక్షలు చేస్తారు. మందులు కూడా ఉచితంగా ఇస్తారట.

వయోజనవిద్య బాధ్యత స్వచ్ఛంద సంస్థలకు

జిల్లాలోని గూడూరు, బుచ్చిరెడ్డిపాలెం మినహా తతిమా గ్రామాల్లో వయోజన విద్యాకేంద్రాలు నిర్వహించే బాధ్యతను స్వచ్ఛంద సేవా సంస్థలకు అప్పగిస్తారట. వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వై. వెంకటరెడ్డి తెలియజేస్తున్నారు. రిజిష్టర్ చేయబడి, మంచిఅనుభవం, సేవా ప్రవృత్తి గల స్వచ్ఛంద సంస్థలు పూర్తి వివరాలతో దరఖాస్తులను డిప్యూటీ డైరెక్టర్, వయోజనవిద్య, కేరాఫ్ జిల్లాపౌర సంబంధ శాఖాధికారి, నెల్లూరు అనే చిరునామాకు పంపుకోవాలట.

కావలి బి జె పి

కావలి టౌన్ బి.జె.పి. అధ్యక్షుడుగా అద్దేపల్లి శేషప్రసాద్, కార్యదర్శిగా శంకరనారాయణ, కోశాధికారిగా హరగోపాల్ ఎన్నికైనారు.

పోలీసు శిక్షణ

కావలి, బోగోలు, జలదంకి మండలాలకు చెందిన గ్రామ సహాయకులు, గ్రామ నౌకర్లకు పోలీసు శిక్షణయిచ్చే శిబిరం మొన్న 28 తేది కావలిలో నిర్వహించారు. ఆర్.డి.వో. శ్రీ బోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షించారు. గ్రామ సహాయకులను, తలారి, వెట్టి, నీరుకట్టు నౌకర్లను గ్రామ పోలీసు చట్టం పరిధిలోకితెచ్చి, వారికి శిక్షణ ఇవ్వడానికి ఈ శిబిరం ఏర్పాటైంది. కావలి డివిజనల్ పోలీసు అధికారి శ్రీ వి. సత్యనారాయణ, కావలి, టవున్‌క్రాక, తప్పరాం తిప్ప ఎస్.ఐ. లు పాల్గొన్నారు.

జేసీస్ వైద్యశిబిరం

కావలి మండలం రాజువారి చింతలపాలెంలో కావలి జేసీస్ ఇటీవల ఒక ఉచిత వైద్యశిబిరం నిర్వహించింది. 300 మంది రోగులు 'ఫ్రీ' గా పరీక్షలు చేయించుకొని, మందులు తీసుకున్నారు. డాక్టర్ రామమూర్తి చర్మవ్యాధులను, డాక్టర్ రవికుమార్ చిన్నపిల్లల జబ్బులను, డాక్టర్ పి. విజయ, డాక్టర్ విజయలక్ష్మి స్త్రీల గర్భకోశ వ్యాధులను, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకారెడ్డి సాధారణ రోగులను పరీక్షించారు. ★

గూడూరు న్యూస్

(3 వ పేజీ తరువాత)

చూపారు. పోలీసులు విధి నిర్వహణలో అధికారాలకు భయపడాల్సిన పనిలేదని, ఆయన తన సహజ ధోరణిలో చెప్పుకుని పోయారు. ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఎన్ని సెక్షనులున్నా పేదలకు, సామాన్యులకు వాటి గురించి తెలియక పోవడం విచారకరమన్నారు. పూర్ణచంద్రని ప్రసంగం అందరినీ ఆకట్టుకున్నది.

గూడూరు ఎం. ఆర్. ఓ. శ్రీ పి. కోటయ్య వందనాలు చెల్లించారు.

జనవాణి

(3 వ పేజీ తరువాత)

బండ్లెక్కించుదలేస్తున్న ముఖ్యమంత్రిగారే స్వయంగా కుస్తీ గోదాలో దిగితే భలే వుంటుందిగదా! ఇంకా జనం విరగబడి చూస్తారు. బోలెడంత ప్రచారమూ వొస్తుంది. కోర్టు తీర్పుల బదులు కుస్తీ పోటీలు, ఎడ్ల పందాలు, ముగ్గుల పోటీలు వంటి తొక్కబాడు ఎత్తుగడలతో తడిగివేసుకోవాలనుకోవడం హాస్యాస్పదం.

బాలాజీనగర్ — ఎన్. రామారావు

రాజీవ్ గాంధీకి అభినందనలు

స్వర్ణ దేవాలయంనుండి టెర్రరిస్టులను పారివేయడంలో ఎంతో సంయమనంతో, ధైర్యంగా, హుందాగా వ్యవహరించిన మన యువ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ నిజంగా అభినందనీయులు. కడుపు కట్టిన పోషణ స్వాతంత్ర్యసంరక్షణ [illegible] ప్రజలకు రక్షణార్థం తనంతో [illegible] ప్రభుత్వం మరింత సాహసంతో వ్యవహరించి, పంజాబు సమస్యను శాశ్వతంగా పరిష్కరించ వలెను.

[illegible] — వై. శ్రీహరి

ప్రతిపక్షాల ఐక్యత దేశానికే ప్రమాదం

ప్రతిపక్షాల ఐక్యత పేరుతో వివిధ ప్రతిపక్షాలవారు కలిసి మల్ల గుల్లాలు పడుతూ, ఎప్పటికప్పుడు పిచ్చికార్త కొత్త ఆలోచనలు చేస్తున్నారు. వి పి సింగ్ మొదలు ఎన్టీ ఆర్ వరకూ ఎవరికి వారు పంచరంగుల కలలు కంటూ తామే ప్రధాని కావాలని ఉవ్విళ్లూరుతున్నారు. కేవలం ప్రధాన మంత్రి కుర్చీలో కూర్చోవాలనే ఒకే ఒక్క 'ఆశ' తప్ప వివిధమైన ఆశయాలు, సిద్ధాంతాలు లేని ఈ ప్రతిపక్షాల చేతికి దేశాన్ని అప్పగిస్తే కోరికోరి దేశ ప్రజలు ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అవుతుంది. ఇందిరాగాంధీ మీద ద్వేషంతో ఆనాడు, రాజీవ్‌గాంధీ పట్ల వ్యతిరేకతతో ఈనాడు ప్రతిపక్షాల వారు చేస్తున్న ఈ ప్రయోగాలకు తలవొగ్గితే దేశం గతి అధోగతే!

వెంకటగిరి — ఎ. కె. ఆచారి

జిల్లా దివానీ కోర్టులో

నెల్లూరు D.M C

O.S. 688/79 E.P. 184/81

L. మాణిక్యాలరావు. డి.హెచ్.ఆర్.

(1) Ch. ఆదినారాయణ (Died)

(2) Ch. వెంకటరత్నారావు.

(3) Ch. ప్రభాకరరావు.

(4) Ch. రమేష్ బాబు.

- J.D.R.s.

పై నెంబరు దావాలో ఈ క్రింద వివరించబడిన దాఖా ఇల్లుస్థలము 20.6.88 వతేదీన ఉదయం 10.30 నిమిషాలకు వేలం వేయబడును. కావున పాటుకోదలచిన వారు పై తేదీన కోర్టుకు హాజరై బహిరంగ వేలంలో పాడుకోవచ్చును.

ఆస్తి వివరము

కృష్ణాజిల్లా బందరు తాలూకా సబ్‌రిజిష్ట్రారు వారి యిలాకా బందరు రాజుపేటలో నున్న ఉమ్మడి జెడిం సంపూర్ణ స్వాధీన హక్కుక్రమములలో గల వేలం కావలసిన స్థిరాస్తి వివరం :

డోర్ నం. 4/567 4/729 లోని 804 చ॥గ॥ స్థలములో దాబా యింటికి హద్దులు :

తూ) శాఖమూరి సుబ్బారావుగారి ఇల్లు

ద) రాజగోపాలస్వామివారి స్థలము

ప) రాజవీధి ఉ) మావాని సుబ్బారావుగారి ఇల్లు హద్దుల మధ్యస్థమైన 804 చ॥ గ॥ స్థలంలో దాబా తలుపులు దర్వాజాలు, ఎలక్ట్రిక్ ఫిట్టింగులతో సహా

7.8.69 గల శిథుగుళ రాజశేషయ్యగారి పేరున వ్రాయబడిన రు. 5000/- అస్వాధీనపు తనఖాకు లోబడి వేలము కావలసి యున్నది ఇది దాఖలా 14/18-5-87 వతేదీన రు. 30,000/- లకు 182చ॥గ॥ 110-869 చ॥మీ॥ స్థలం రాయపురెడ్డి సూర్యనారాయణ క్రియం చాలోచేగాన లోబడనవసరంలేదు

డి హో విలువ రు. 6000/-

ఆమీనా విలువ రు. 40,000/-

-ఎ. సి. ఉదయవర్లు

డి హో అడ్వొకేటు

అల్లీపురం గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

నెల్లూరుమండలం అల్లీపురం గ్రామపంచాయతీకి 1988-89 సం॥మునకు ఈ క్రిందకనపరచిన వస్తువులు సప్లయిచేయుటకు తే 8-6-88 దినవుదయం 10 గంటలలోగా అర్హతైన్న డీలర్లనుండి సీల్డు టెండర్లు కోరడమైనది అదేరోజు సాయంకాలము 4 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు వేయదలచినవారు టెండరు డిపాజిట్టు ముందుగా చెల్లించి రశీదును టెండరుకు జతపరచవలయును. యితర వివరములు ఆఫీసు పనిచేయువేళలో తెలుసుకొనవచ్చును.

1) వీధిదీపములకు కావలసిన 4అ. 40W ట్యూబ్ లైటుఫిటింగులు (అల్యూమినియంబాడి, కాపర్ చోక్స్, కండెన్సరు ట్యూబ్ తోసహా) మరియు క్లాంపులు, బోల్టులు, జిఐపైపు, 3/20వైరుతోసహా 50.సెట్లు రిపేలువారీగా సప్లయిచేయుట. టెండరుడిపాజిట్లు రు 100/-.

2) 40 W స్వ్యాకబల్బులు. స్వ్యాకహోల్డర్లు, వైరు, 4,'ట్యూబ్‌లు, చోకులు స్టార్టర్లు, హోల్డర్లువగైరా రిపేలువారీగా సప్లయిచేయుట టెండరు డిపాజిట్లు రు 50/-.

3) P.W S. స్కీములవిడిభాగములు, గొట్టపుబావుల విడిభాగములు రిపేలువారీగాసప్లయిచేయుట. టెండరు డిపాజిట్టు రు 25/-.

గమనిక:— క్రాంప్టన్, ఫిలిప్స్, సిల్వేనియా, లేహాకీ కంపెనీల్కెఅధరైజ్డు డీలర్లు మాత్రమే టెండరుదాఖలుచేయవలయును.

నోమిరెడ్డి హర్షవర్ధనరెడ్డి

సర్పంచ్

ప్రభుత్వమున్న! పరిశుభ్రత!! స్థాపితం:1970 విద్యకు!!!

ప్రభాత్

ఇంగ్లీష్‌మీడియం స్కూల్

3 సం॥లనుండి 12 సం॥లలోపు పిల్లలకు BABY క్లాసునుండి 7వ తరగతి వరకు ప్రవేశము.......

18/70-1 తోటకూర. నెల్లూరు-524001

అడ్మిషన్లు ప్రారంభం 6.6.1988

అసలు సిసలు ఆంధ్రా శాఖాహార భోజనం

మధురమైన రుచులతో మాంసాహార వంటకం

చవులూరించే రీతిలో చైనీస్ రకాలు

★

కమ్మని రుచులేకాక కమనీయ వాతావరణం

పిల్చిందే తడవుగా పల్కి సేవలందించే సిబ్బంది

వాకిటనిల్చి స్వాగతించే ఆదరపూర్వక ఆతిథ్యం.

★

మద్రాసుకు వస్తే మా దగ్గరకు

రావడం మరచిపోకండి.

హోటల్ నాగార్జున ఏ.సి.

కమ్మని తెలుగింటి మాంసాహార భోజనశాల

38, పాండీబజార్, మద్రాసు-600 017

టెలిఫోన్ : 445239

సోమశిల

(4 వ పేజీ తరువాయి)

కాకుండా అన్నమూరు ప్రాంతం కావలి, కనుపూరు కాల్వల ఆయకట్టు అందటి అప్పుడు సిఖ్ఖ కరువు అనేదేవుండదు. 16 టి.ఎం.సి.ల నిల్వ సామర్థ్యంలోనే సెంటపనటుకు శిఖ్ఖ చవ్వగల్గిన అవకాశం కొరికివవ్వదు. అంతకు మూడు రెట్లు రిజర్వాయర్ వల్ల కల్గే ప్రయోజనాలను ఊహించుకోవచ్చు.

నెల్లూరులో సోమశిల ప్రాజెక్టు ప్రారంభ తిప్పవాన్ని చాలా ఘనంగా, వేడుకగా జరపడానికి యత్నిస్తున్నట్టున్నారు ఎస్. ఇ. గారు!

ఇక స్వామీ ఆరోపణల విషయానికి వస్తే. మేము గత వారం ప్రాసిచింతా ఆఘాతాలు, అసత్యాలు అని కొట్టిపారేస్తున్నారాయన. కరువు నిధులు రెండుకోట్ల రూపాయలు వచ్చిందిమాత్రం వాస్తవమేనట కాని, వాటిని దుర్వినియోగం చేశారన్న ఆరోపణ అవాస్తవమట!

వచ్చిన రెండు కోట్లలో 166 లక్షల రూపాయలను గతంలో టెండర్లు పిల్చి, అగ్రిమెంట్లు అయిన పనులకు వాడారట. డ్యామ్ పనులకు 76 లక్షలు, కావలి కాలువ కొన సాగుదల పనులకు 44 లక్షలు నార్త్ ఫీడర్ కాలువను అన్నమూరు వరకు తీసుకెళ్ళడానికి 21 లక్షలు, సౌత్ ఫీడర్ కాలువకు 10 లక్షలు వ్యయమైందట. ఈ మొత్తం కోటి 66 లక్షల రూపాయల పనులను టెండర్ ప్రకారం ఇచ్చారట.

మిగిలిన 46 లక్షలుమాత్రం రాజీవ్ గాంధీ జాతీయ ప్రకటించిన శ్రమ శక్తి పథకం క్రింద వెచ్చించారట. శ్రమశక్తి పథకం అంటే టెండర్లు గింధర్లు పిలవకుండా, కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా నేరుగా కూలీలకే పనులను అప్పచెప్పి పని చేయించడం. కూలీలలో నుండి ఒక మేస్త్రీని ఎన్నుకుని, అతడి పేరుపైనే చెక్కు వ్రాసి, డబ్బు చెల్లించారట.

శ్రమశక్తి పథకమే అయినా, సోమశిల ప్రాజెక్ట్ రిపోర్టులో పేర్కొన్న పనులను మాత్రమే చేపట్టామని, నిజమైన కూలీలనే ఎంపికచేసి పనులప్పచెప్పామని, రాజకీయ వాదుల వంటి కూలీలప్పుడావిడి పనిలి ఇచ్చి సిపార్సులు చేస్తే నిప్పుడివచ్చుగాని. రాజకీయవాదులెవరికీ తాము పనులివ్వలేదని, కాంట్రాక్టర్ల ప్రమేయం ఎక్కడా లేదని ఎస్. ఇ. వివరించారు.

ఈ పనులన్నిండేసీ డ్యామ్‌కు దానికి అనుబంధమైన ఫీడర్ కాల్వలకే పరిమితం చేశాముకాని వృధాపనులు చేపట్టలేదంటున్నారు. డ్యామ్‌కు దక్షిణంగా కొండపై త్రవ్వుతున్న కాల్వకు సంబంధించి ఈ నిధులు వాడలేదని, దానికి ప్రత్యేకంగా 10కోట్ల నిధులు వెచ్చిస్తున్నామనిచెప్పారు. ఇంకొక 4 కోట్లు ఇవ్వ పెడితే ఆ కాల్వపని పూర్తయి, సోమశిలకు, తెలుగుగంగకు లింకు ఏర్పడుతుందట.

మెకానికల్ డివిజన్‌కు సంబంధించి తాము ఏ యంత్రాన్నీ, వాహనాన్నీ దుర్వినియోగం చేయడంలేదంటున్నారాయన. ప్రొక్లయినర్లు, బుల్ డోజర్లు, టిప్పర్లు తదితరాలు వేటినీ ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇవ్వడంలేదని, డిపార్ట్‌మెంట్ ద్వారానే పనిచేస్తున్నామని, తమ ప్రాజెక్టు యంత్రాలు, వాహనాలు గోదావరి వరదల సమయంలో పోలవరం దగ్గర; మాచర్లలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుదగ్గర; కె. సి. కెనాల్‌కు సంబంధించి సుంకేసుల దగ్గర పనిచేసి, అందరిమెప్పు పొందామని రాష్ట్రంలో ఎక్కడ ఏ అత్యవసర పరిస్థితి ఏర్పడినా తమ యంత్రాలనే తెప్పించుకొంటారని చెప్తున్నారు ఎస్. ఇ. అయితే వున్న 24 టిప్పర్లలో సగం పని చేయక మూలపడివున్నాయని అయనే ఒప్పుకొంటున్నారు.

మెత్తంమీద సూపరింటెండింగ్ ఇంజనీరుగారు తమ క్రింది అధికార్లను జాగానే సమర్థించుకుంటున్నారు. అయితే నిప్పు లేనిదే పొగరాదు, ఏ తప్పు జరగకుండా ఇంత పెద్ద ఎత్తున దుర్వినియోగం ఆరోపణలు వస్తున్నాయంటే నమ్మలేము. గిట్టని వారు, ఐదరిలతోనో మరొక రకంగానో అసంతృప్తులైన వారుచెప్పే కట్టు కథలుగా కొట్టిపారేయడం తొందరపాటే అవుతుంది. అవకతవకల నిర్మాణం, తప్పుడు బిల్లుల దౌర్భాగ్యంపై డిపార్ట్‌మెంట్‌ను దుయ్యబట్టారు, ఇటీవల సర్వీసులను క్రమబద్ధం చేయకుండే న్యాయంకోసం కోర్టుకు పోలామని హెచ్చరించారు.

★

వీర జంగమ సంఘం

వీర (జ ద మ) జంగమకులస్తులు షెడ్యూల్డు కులాలకు చెందినవారేనని సుప్రీంకోర్టు తీర్పుయిచ్చినందువల్ల ఆకులమువారు కులధృవీకరణ పత్రం పొందడానికి జిల్లా సంఘాలను సంప్రదించవచ్చునని జిల్లా వీర జంగమసంఘంవారు తెలియ జేస్తున్నారు.

పోలీస్ స్టేషన్‌లు

శ్రీనివాసులురెడ్డిగారు జిల్లాలో పోలీస్ స్టేషన్ల విషయంకూడా కదిలించారు. పరిపాలన మంత్రికి ఆయన పంపిన విజ్ఞాపన పత్రానికి ప్రభుత్వ ఉపకార్యదర్శి ఎస్. వి. ఆర్. ప్రభాకరశాస్త్రి నుండి సమాధానం వచ్చింది. నెల్లూరుజిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో పోలీస్ స్టేషనులు నెలకొల్పడానికి ఫిబ్రవరి 18 వతేది ఉత్తర్వులు జారీ చేశారట. మిగిలిన విషయాలు సంబంధిత కార్యాలయాల పరిశీలనలో వున్నాయట. ఇదీ ఆ లేఖ సారాంశం.

★

సింహపురి

(4 వ పేజీ తరువాయి)

టెలిఫోన్ల సదస్సు

టెలిఫోన్ల గందరగోళం, అస్తవ్యస్త 'అవక తవకల'తో విసిగి వేసారిపోయిన నెల్లూరీయులు మొన్న టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ మీదవిరుచుకు పడ్డారు, డిపార్ట్‌మెంట్ వాళ్ళు, శిక్ష్య విధిరి, వాగ్బాణాలతో ఏక్కి పెండారి, ఉతికి, ఆరవేశారు.

కొల్ల పద్మావతమ్మ మహిళాగ్రంథాలయంలో 21 తేది సాయంకాలం జరిగింది టెలిఫోన్ వాడకందార్ల సదస్సు. ఈమధ్య కొంత గాలంగా టెలిఫోన్ల దుమ్ము దులిపేస్తున్న అడ్వకేట్ పి. సి. రెడ్డిగారు సదస్సు నిర్వహించారు. టెలిఫోన్ వాడకందార్ల సంఘం కార్యదర్శి సి. హెచ్. రమణయ్య, సాహితీవేత్త అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, కర్షక వి కె. వి. రమణయ్య, ప్రముఖ న్యాయవాదులు వై. వి. శేషయ్య, మద్దాలి మల్లికార్జునరావు, అడిటర్లు డి. వి. రమణయ్య, పి. జానకి రామయ్య, అనం వెంకట కృష్ణారెడ్డి ప్రసంగించారు.

పొన్నగలవారికి నాలుగేళ్ళుగా క్రైక్లీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు; పోగా రాక్లీలు పెంచారు. నెలలో మూడోవంతు రోజులుకూడా పోన్లు పనిచెయ్యకుండా మౌనవ్రతం పడుతున్నాయి; టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎంత ఫండాలంగా, అగమ్యగోచరంగావుందో చెప్పలేమంటూ వక్తలు గగ్గోలుపెట్టారు.

WANTED

Smart young ladies with a skill to sell and conversate pleasuntly are wanted to organise door to door sales canvass.
Attractive salary offered.

SRAVYA Enterprises
16/1200 Kasturidevi Nagar
Nellore 524 001.
Ph. 4514 (p.p) or 5041 (p.p)

మురళీకృష్ణుడు

(9 వ పేజీ తరువాయి)

దేవికా, కె. ఎస్. హరి, కె. సత్యం, శివసుబ్రహ్మణ్యం, సాహుల్, కె. రామలింగేశ్వరరావు, సి. వెంకటేశ్వరరావు, ఎం. రంగారెడ్డి, జాక్షి, మజ్జి కృష్ణప్రసాద్, నరహరి, రామారావు సాంకేతిక సారథులు. దర్శకత్వం: కోడి రామకృష్ణ.

★

కవితలు

(4 వ పేజీ తరువాయి)

విగరటివాల్లా నిటారుగా
నిల్చుని కనిపించే విద్యుత్ పేలాలు!

సింగిల్ మ్యాన్ సర్వీస్

కండక్టరు జీతం పొదుపు
ప్రయాణీకుల సౌకర్యం కుదువ
టాకీసీట్లతోనే
కదలిపోతుంది బండి
అవసరమున్నా
ఎక్కువేసిక నిస్సహాయంగానే
నిలిచిపోయే జనమెందరో
గూడూరులాంటి
బస్‌స్టేషన్లలో బుకింగ్‌లేక
ఇదేనా దీనికి కారణం?
ప్రజాసేవార్థం అంటూనే
ఈ పద్ధతి ఎందరాదులు?
సింగిల్‌మాన్ సర్వీసు
ఆర్టీసికి తప్పని లాసు

★

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్‌లు వగైరాలకు మీరు ఇష్టపడేవెంటనే మా
ఆటో జెరాక్స్‌నందు
విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడినప్పటికి, జనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురు-నెల్లూరు
గ్రామ్స్ : జెరాక్స్ పోన్ : 3849

రూ. 450/-కే
గ్యాస్ స్టౌ
మీరు మెచ్చే
అన్ని రకములైన గ్యాస్ స్టౌలు మావద్ద సరసమైన ధరలకు లభించును

ప్రభుత్వ ఉత్తరువు:
కొత్త గ్యాస్ కనెక్షన్ తీసికొను నప్పుడు వినియోగదారులు గ్యాస్ స్టౌను విధిగా గ్యాస్ డీలర్లవద్దనే కొనవలసినవసరంలేదు. వారి ఇష్టం వచ్చినచోట వారికిచ్చిన స్టౌను ఐ. ఎస్. ఐ. మార్కు వుంటే దాన్ని ఖరీదు చేసుకోవచ్చు.

రెడ్డి & రెడ్డి
ట్రంకు రోడ్డు, నెల్లూరు ఫోన్ 3666

విజయవాడ 1వ అడిషనల్ సబ్ కోర్టులో

O S 826/83 E P 163/86

Between

M/s. అలహాబాద్ బ్యాంక్ విజయవాడ డి హో

M/s. విక్టోరియా టెక్స్‌టైల్స్ పొరట్టిన వగైరా -జె డి లు

కొత్తిదెన యోగానంద ప్రసాద్ S/O. సత్యనారాయణ, హిందు కాలేజి రోడ్డు, మాచవరం, విజయవాడ-4 2వ జె డి ఆర్

ఈ నెంబరు దావా ఇ పి 163/86లో 2వ జె డి ఆర్ అయిన కొత్తిదెన యోగానంద ప్రసాద్ గారికి జప్తు నోటీసు నిమిత్తము 23.6.88 తేదీన వాయిదా అయివున్నది. సదరు తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తన ఆక్షేపణలు తెలుపుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానింపబడును.

-కె. వెంకటప్రసాద్
డి హో తరపు అడ్వొకేటు

కావలి డి॥ము॥ కోర్టులో

I A 369/88 O S 69/88

Kassetti Malakondaiah on behalf of himself and other creditors of late Perla Vankaiah

-పిటిషనరు/వాది

పేర్ల అనసూయమ్మ వగైరా

-రెస్పాండెం ట్/ప్రతివాదులు

CPCO1R8 ప్రకారము యానెంబర్సు లేటు. పేర్ల. వెంకయ్య, General body of Creditors కు వుండినదిన జాబితా రాబట్టుకొనుటకు అందరిరతవున యూవాది దావాదారులున్నేసి సదరు దావాను అందరితరపున విచారణ జరుపుటలగున ఆర్డరును డిక్రీ చెపాసిత లోరాలు చేయుటకు పర్మిషన్ కోరి పిటిషన్ పెట్టియున్నందుకు సదరు పిటిషన్ మీద ఎలాంటి ఆక్షేపణలు వున్న 8.6.88 తేదిన పై కోర్టులో హాజరయి తమరుగూర ఆక్షేపణలు తెలుపుకోవలసి వదిగా కోరడమైనది.

వి. రామకృష్ణరాజు
పిటిషనరు అడ్వొకేటు

మీ ఇంటి నీటి అవసరాలకు అత్యధిక ప్రజాదరణ పొందిన కుమార్ పిస్టన్ పంపులు
అథరైజ్డ్ డీలర్లు
మూర్తి ఇంజనీరింగ్ కంపెని
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు
Phone : 5189

Van for Sale

Matadar 1971 Model

Contact :
SURESH FANCY
Big Bazaar, Nellore
phone : 5248, 6457

తెనాలి ప్రి॥ ము॥ కోర్టులో

O. S. 250 E. P. 203/87

రూము వెంకటకృష్ణారావు -డి హో
వది
గోరి జేజీలు -అడ్జిమెంటు డెటార్

To

గోరిజేజీలు S/O. వెంకటేశ్వర్లు ఎంక్వైరియార్, గాంధీనగర్, తెనాలి

పై నంబరు ఇ.పి. 203/87లో మీకు ఆర్డరు 31 రూలు 54 నోటీసు నిమిత్తం 29-6-88 తేదికి వాయిదావేసినారు. మీరు వాయిదానాడు ఉదయం 10-30 గంటకు మీరు స్వయముగాగాని అడ్వొకేటుగారి ద్వారాగాని పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

-వంకా కోటేశ్వరరావు
డి హో అడ్వొకేటు

The largest selling name with the largest range.

Available on D.G.S.& D. Rate Contract

USHA WATER COOLERS

A quality product from SHRIRAM REFRIGERATION IND. LTD

Sales & Service
Babu Electronics
KAPU STREET
NELLORE
Phone : 4212

ఆత్మగౌరవం (మొదటి పేజీ తరువాయి)

గ్రామ పండుగగా వేదికపై దర్శించిన 'ప్రతినిధుల'కు ముఖ్యమంత్రుల వారు మహోత్సవ సౌభాగ్య అలంకరణలో ఒకనాటి కీర్తిని పొగడుకుంటూ, కాంగ్రెసును తిట్టినతిట్టు తిట్టకుండా తిరుగు ఒక ఉపన్యాసం దంచడం, కార్యవర్గం పేర్ల ప్రకటించలేకపోవడం. అంతే! వీరవిహారం ఎవరైనా తన అధిపత్యం చెప్పడానికి లేవకోకూడదనే 'నా ధ్యేయం' అని గడ చూపుతున్నారు ముఖ్యమంత్రి.

ప్రతినిధుల సభ ప్రహసనానికిపోను మిగిలిన సమయాన్ని ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలతో సహా అందరూ కోడి పందాల దగ్గర, పేకాట పోటీలదగ్గర, పక్షుల వేట దగ్గర, కోతులు, కొంగల దగ్గర వెచ్చిస్తున్నారు.

ఇంతమాత్రం దానికి ఈ గంగమ్మ జాతరకు మహానాడు అని పేరు పెట్టడం ఎందుకో ఎంత ఆలోచించినా ఎవరికీ అర్థం కావడం లేదు.

మహానాడులో ప్రయోజనకర రాజకీయ కార్యక్రమమేదీ జరగకపోవడం సంగతటుంచండి, జాతీయరాజకీయాంలో తెలుగు ప్రజల పరువుతీసే, సిగ్గుచేసే పనులెన్నో జరుగుతున్నాయిక్కడ! అందులో ముఖ్యమైనది ఎన్టీ ఆర్ వాదాంత్యమే! పంజాబ్ సమస్యపైన ఆయన చేసిన వ్యాఖ్యలు ఆరుకోట్ల ఆంధ్రులనేకాదు, యావద్భారతాన్నీ దిగ్భ్రాంతి పరుస్తున్నాయి. స్వర్ణ దేవాలయంనుంచి తీవ్రవాదులను బయటకు రప్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ బ్లాక్ థండర్‌ను ఆయన విమర్శించారు. దీన్ని సీరియస్‌గా తీసుకుంటే, జాతి విద్రోహ వ్యాఖ్యానంగా పరిగణించవలసివస్తుంది. పాకిస్తాన్ అండతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న ద్రోహులకు తీవ్రవాదులకే సానుభూతిలేని సమయంలో ఎన్టీఆర్ వారిని సమర్థించడం యావద్భారతాన్నీ దిగ్భ్రాంతి పరచింది. శ్రీలంక విషయంలోకూడా ఎన్టీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.

జాతీయ సమస్యలపట్ల సరైన అవగాహన, పరిజ్ఞానం లేకుండా ఆయనచేసిన ఈ వ్యాఖ్యలు దేశమంతటిలోనూ తెలుగు వారిని నవ్వులపాలు చేస్తున్నాయి; చులకన చేస్తున్నాయి.

ఇంకొక ప్రక్క మహానాడులో తెలుగు దేశంపార్టీ అవినీతి, అధికార దుర్వినియోగం అవధులు మించిపోతున్నాయి. మహానాడు సమావేశాలకు ఎంతో ముందుగానే రాష్ట్రమంతటా కాంట్రాక్టర్లు, వ్యాపారుల దగ్గర పార్టీ నాయకులు కోట్లాది రూపాయల నిధి వసూలుచేశారు. అది చాలక ముఖ్యమంత్రి ఇప్పుడు స్వయంగా చందాలు దండుతున్నారు. హుండీల వ్యాపారమంతా ఈ నిధులను తెల్లధనంగా మార్చుకునే ప్రయత్నమే. ఆవరణంలో నాలుగు హుండీలు పెడితే, ముఖ్యమంత్రి కుటీరంలో ఒక్కటుంటే ఒక్కటే వుంది. బయట నాలుగిండీలో కలిసి రెండుమూడు వేల రూపాయల చిల్లరపైసలు, నోట్లు వస్తుంటే, ముఖ్యమంత్రి చేరి క్రింద వుండే హుండీలో 4, 5 లక్షలు రాలుతున్నాయట. నిజానికి ఈ కుటీరంలోకి సాదాసీదా మనిషన్నవాడెవరూ అడుగు పెట్టలేరు. అంతా బడాబడా కోటీశ్వరులకే ప్రవేశం. వారి దగ్గర ముఖ్యమంత్రే స్వయంగా అడిగి నిధులు తీసుకుంటున్నారట. చంద్రబాబు నాయుడు ఫోన్ చేస్తే ఇచ్చాం, వసంత నాగేశ్వరరావు తన కోటా అంటే ఇచ్చాం. ఇప్పుడు మళ్ళీ ఆయనే అడుగుతున్నారు. ఇన్నిసార్లు ఎక్కడనుంచి తెచ్చి ఇవ్వాలి అని వాపోయాడొక విజయవాడ వ్యాపారి! మహానాడు అవినీతికి ఇదొక చిన్న సాదృశ్యంమాత్రమే!

అధికార దుర్వినియోగానికి అవధులే లేవు. మహానాడు కార్యక్రమాలన్నీ చూస్తున్నది అధికారులే! ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్‌లు ప్రభుత్వఖజానా నుంచి ఖర్చుచేసి నిర్మించిన స్టాల్స్‌నిండా ఎన్టీరామారావు సినిమా కటౌట్లే! ప్రభుత్వ డబ్బుతో ఇంత పచ్చిగా, ఇంత నిస్సిగ్గుగా, ఇంత నీచంగా తన స్వంత ప్రచారం, తన స్వంతపార్టీ ప్రచారం చేసుకునే నాయకుడు దేశంలోనే కన్పించడు.

దాదాపు అన్ని ప్రభుత్వశాఖలూ మహానాడును ప్రభుత్వ కార్యక్రమంగానే భావిస్తున్నాయి. ఆర్.టి.సి. బస్సులు రాష్ట్రంలోని అన్నిజిల్లాలనుంచి విజయవాడకు మహానాడు స్పెషల్స్ నడుపుతున్నాయి. ఇరవైమంది ప్రయాణీకులుంటేచాలు - ఒక ప్రత్యేక బస్సు నడపమన్నారట, అవి కూడా ఎక్స్‌ప్రెస్, సూపర్ డీలక్స్ బస్సులు. ఛార్జిమాత్రం ఆర్డినరీ ప్యాసింజరు ఛార్జి. ప్రజలు ఏమైనా అనుకుంటారనే భయము, ఆలోచనే వీరిలోలేదు.

హైదరాబాదు జంతు ప్రదర్శనశాల నుంచి పులులు, సింహాలు తీసుకొని రావడం మరొక బహిరంగ అధికార దుర్వినియోగం. అత్యంత అరుదైన జాతులకు చెందిన ఈ పులులను జూ అధికారులు కన్నబిడ్డలకంటే ఎక్కువగా చూసుకుంటారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం ముఖం వాచిపోయిన ముద్దుకృష్ణమనాయుడు అధికారులను బెదిరించి బోనులలో బంధించి లాక్కొచ్చారు. మహానాడులో జరుగుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ వధ, దుర్మార్గమైన దుర్వినియోగాలనుచూసి తట్టుకోలేక పోయాయేమో అవి వచ్చిన రెండవరోజే తిండిసైతం మానేసిసొమ్మసిల్లి పడిపోయాయి. అవితర్వాత ఆ పాపమెక్కడ తమకు చుట్టుకుంటుందో అన్న భయంతో మంత్రుల మాటలను ధిక్కరించి అధికారులు వాటిని వెనక్కు పంపేశారు.

పార్టీలో అల్లకల్లోల ప్రచ్ఛన్న యుద్ధ నిలయంగా మహానాడు వేదిక అవుతున్నది. పెద్దల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావు చాలా నైపుణ్యంగా మహానాడు నిర్వహణలో పెద్ద పీట సంపాదించారు. మొదటమొదట చంద్రబాబునాయుడు అదంతా తనభుజాలపైనే వున్నట్లు నటించినప్పటికీ, చివరికొచ్చేసరికి ఆయన కర్షకపరిషత్ స్టాలుకు పరిమితం కాకతప్పలేదు. మహానాడు ప్రాంగణంలో ఐదు మినీథియేటర్లను నిర్మించి, వాటిలో ఎన్ టి ఆర్ చిత్రాలు ప్రదర్శించి, మెప్పు పొందాలని చంద్రబాబు తలపెట్టాడు. ఆ కార్యంను వసంత నాగేశ్వరరావుకు అప్పగించారు. కాని తీరా మహానాడు ప్రారంభోత్సవం జరిగేనాటికి రెండు థియేటర్లు కూడా పూర్తికాలేదు. అలవాటు ప్రకారం వసంత నాగేశ్వరరావును పిలిపించి కోపపడబోతే ఆయన "నువ్వెవడు నన్ను అడగడానికి" అని ఎదురు తిరిగాడు. కృష్ణవేణి హోటల్‌లో పదిమంది ఎదుట జరిగిన ఈ సంఘటనతో చంద్రబాబు దిమ్మతిరిగిపోయింది. అనాటినుంచి ఆయన అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఈ సంఘటనలో తనపైన విజయం సాధించిన వెంకటేశ్వరరావును తెలుగు యువత కార్యవర్గం ఎంపికలో చంద్రబాబునాయుడు గట్టిదెబ్బ కొట్టాడు. ముఖ్యమంత్రి చెవిలో గుసగుసలాడి వెంకటేశ్వరరావు అధ్యక్షుడు కాకుండా చూడడమేకాక, ఆయన మనుష్యులనూ పదవులలోకి రానివ్వలేదు. ఇది చాలా పెద్ద ఘర్షణకు దారి తీయాల్సిందే కాని, వెంకటేశ్వరరావే సర్దుకొని పోయారు ★

ప్రతిపక్షాలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర నాయకులు రంగ ప్రవేశంచేసి బి.జె.పి. పార్టీనే సమావేశానికి హాజరు కాకూడదనే నిర్ణయం తీసుకోవడంతో తెలుగుదేశం, సి.పి.ఎం. సంబంధాలకు అర్థం తిరిగింది. సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీలేకాక ఇది వ్రాస్తున్న సమయానికి లోక్‌దళ్ (బి) అధ్యక్షుడు శ్రీ హెచ్.ఎన్. బహుగుణ, ప్రతిపక్షాల ప్రభుత్వం అంటూ ఏర్పడితే ప్రధాని కాగలడని భావిస్తున్న శ్రీ వి.పి. సింగ్, బి.జె.పి. నాయకుడు శ్రీ ఎ.బి. వాజ్‌పేయి తదితరులుకూడా సమావేశానికి రావడం లేదని తెలిసింది. దీనితో తెలుగుదేశం నాయకులు కల్లదిల్లిపోతున్నారు. అయితే కాళ్ళావేళ్ళాపడి అయినా ప్రతిపక్షనాయకులను రమ్మని వేడుకోవడంలో అందెవేసిన చేయియైన ఆ పార్టీ నాయకులు వారిని రప్పించడానికి చేయవలసిన ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. ముఖ్యంగా సి.పి.ఎం.ను రప్పించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నందువల్ల పరువు మర్యాదకాని ఆ పార్టీ సమావేశానికి హాజరైనా ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఏది ఏమైనప్పటికీ జాతీయ ప్రతిపక్ష నాయకులలో శ్రీ రామారావుకు ఒప్పుకుంటున్న పలుకుబడి లేదన్నది సత్యం. ఏదో ఓ రకంగా ప్రధాని పదవిని చేజిక్కించుకోవాలని ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రతిపక్షాలు గుర్తించాయి. కాంగ్రెస్ నాయకుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ పెట్టిన కేసుల్లో అవినీతి ఆరోపణలకు ఆధారాలున్నాయని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో శ్రీ రామారావు నమ్మదగినవాడు కాదని ప్రతిపక్షాలు భావిస్తున్నాయని, రాష్ట్రానికి చెందిన ఒక జాతీయ ప్రతిపక్ష పార్టీ ప్రముఖుడు చెప్పాడు.

ఇటీవలే వామపక్షాలు శ్రీ రామారావు ఏర్పాటుచేసిన సమావేశాన్ని వెలివేయడం, ఆయనతో అవకాశవాద స్నేహాన్ని పాటిస్తున్న రాష్ట్ర బి.జె.పి.కి కూడా ఇబ్బందికలిగిస్తున్నది. సంవత్సరం క్రింద శ్రీ రామారావుపై పంద అవినీతి ఆరోపణలతో ఛార్జిషీటు పెట్టి ఆయనను గద్దెదించాలని ప్రగల్భాలు పల్కిన ఆ పార్టీనాయకులు తమపార్టీ ఉనికిని కాపాడుకొనేందుకు సిగ్గు విడిచి శ్రీ రామారావు పంచనచేరారన్న విమర్శను ఇప్పటికే ఎదుర్కొంటున్నారు. అయితే ఇప్పుడు వారి కారణంగా శ్రీ రామారావు అస్తిత్వానికే ముప్పు ఏర్పడే అవకాశంవుంది. కనుక ఆయన బి.జె.పి.ని తన పడవలోనుంచి నెట్టివేసినా ఆశ్చర్యపోనక్కరలేదు. ★

విద్యార్థినీ, విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి !

శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్‌వారి నాణ్యతగల్గిన 'శ్రీ' నోట్ పుస్తకములు అతితక్కువ ధరలో మీకు అందజేయుటకై గత సంవత్సరం మాదిరి ఈ సంవత్సరంకూడా జూన్ 1 వ తేదినుండి సేల్స్ కౌంటర్‌లు పునఃప్రారంభిస్తున్నాం.

వి. సుధాకర్.

విజయ్ ఎంటర్‌ప్రైజెస్

లైట్ టవర్ ఎదురుగా వి.ఆర్.సి. సెంటర్-నెల్లూరు

హోటల్ చంద్రశేఖరా ప్రక్కన, ట్రంకురోడ్డు-నెల్లూరు.

Estd - 1988 PHONE : 5199

Dr. SARVEPALLI RADHAKRISHNAN

SCHOOL OF SECONDARY EDUCATION

(an offspring of Dr. Sarvepalli Radhakrishnan College of Commerce, Nellore.)

JAWAHARLAL ROAD, NELLORE-3.

(Near V.R. College.)

మా స్కూలు విధానాలు :

1) తరగతికి 25 మంది మాత్రమే ప్రవేశము
2) అనుభవమున్న Post-graduates మరియు B.Ed. లచే శిక్షణ
3) English medium : 1 to 12 standrad (CBSE Syllabi) 6 to 10 standard (A.P. Govt. Syllabi)
4) Summer Vacations లో Journalism, Photography, Electronics & Computers లో శిక్షణ
5) బస్సు, రిక్షా, హాస్టలు వసతులు కలవు.
6) Modern Teaching Aids-Video Cassettes of CIFFL & Jamia Milia Islamia ఉపయోగించబడతాయి.
7) కొన్ని సంవత్సరముల తరువాత K. G. తరగతినుంచి Competitive examinations వరకు శిక్షణను ఏర్పాటు చేయవలెనని మా ధ్యేయం.

గమనిక : 1988-'89 విద్యాసంవత్సరానికి 1st to 8th Standard వరకు (Both the Media) ప్రవేశము తీసుకొనబడును. ప్రవేశము కోరువారు 5-6-1988 నాడు జరుగబోవు ప్రవేశ పరీక్షకు హాజరు కాగలరు. ముందుగా సంప్రదించండి.

9-6-1988 తేదినాడు స్కూలు ప్రారంభింపబడుతుంది.

P. KRISHNAMURTHY, M.Com.
Director of Studies.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the ZaminRyot Press, Nellore-524001